సాక్షి 24|7

జగిత్యాల

గురువారం 4-1-2018

లక్ష పూలోత్సవం

-16లో▶



కోరుట్లలో వేంకటేశ్వరస్వామికి పూల అభిషేకం



పెగడపల్లి మండలంలో కాలువకు గండి(ఫైల్)

చివరికి చింత

- ఆయకట్టు చివరి పొలాలకు అందని ఎస్సారెస్పీ నీరు..
- కాలువకు ముందు రైతుల గండ్లు.. చివరకు కన్నీళ్లు...
- ఆందోళనబాటలో ఆయకట్టు రైతులు
- స్పందించని అధికార యంత్రాంగం

ఈ ఏడాది రబీకి ఎస్సారెస్పీ నీరు వస్తున్నా కాలువ చివరి భూములకు అందని ద్రాక్షగానే మారింది. ప్రాజెక్టు అధికారులు 8 రోజుల ఆన్, 7 రోజుల ఆఫ్ పద్ధతిలో డిసెంబర్ 25 నుంచి ఏప్రిల్ 16 వరకు నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించలేదు. కాలువల మరమ్మతులు చేపట్టలేదు. దీంతో కాలువ ముందు ఉన్న రైతులే నీటిని ఉపయోగించుకుంటుండగా.. చివరి భూములకు నీరు అందడం గగనంగానే మారింది. వెరసి గ్రామాల్లో ఉద్రిక్తతకు దారి తీస్తోంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ముమ్ముందు ఎలా ఉంటుందోనని అన్నదాత ఆందోళన చెందుతున్నాడు.

-జగిత్యాలఅగ్రికల్చర్

2లో▶

ఏఎన్‌ఎంలకు వాహనాలు

- 'రెక్కలు' పథకానికి ప్రభుత్వం శ్రీకారం..
- సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందించాలని నిర్ణయం
- తప్పనున్న రవాణా ఇబ్బందులు

మెట్‌పల్లి(కోరుట్ల): గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలందించడంలో ఏఎన్‌ఎంలది కీలకపాత్ర. అయితే రవాణాపరంగా తలెత్తుతున్న ఇబ్బందులతో సకాలంలో సేవలు అందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి ద్విచక్రవాహనాలను అందించాలని

-మిగతా 2లో▶



మినీ FOCUS ఉపాధి 'కల్పన' -7లో▶





కుదిరిన ఒప్పందం

- 'రోల్లవాగు'ఆధునికీకరణకు భూసేకరణ కొలిక్కి..
- ఎకరాకు రూ.7.50 లక్షలు
- కలెక్టర్ సమక్షంలో ఒప్పుకున్న నిర్వాసితులు

రోల్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణలో భూములు కోల్పోతున్న రైతులకు చెల్లించే పరిహారం ఓ కొలిక్కి వచ్చింది. ఎకరాకు రూ.7.50లక్షలు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ శరత్ ప్రకటించడంతో నిర్వాసితులు ఒప్పుకున్నారు.

-సారంగాపూర్(జగిత్యాల)

-16లో▶

స్వచ్ఛ దిశగా...



పార్కులో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు కోసం ప్రయత్నాలు
- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న బల్దియాలు
- మెట్‌పల్లిలో నేడు, కోరుట్లలో 8న కేంద్ర బృందం పర్యటన
- జగిత్యాలలో ఖరారుకాని తేదీ..

-జగిత్యాల

2లో▶

ఏఎన్‌ఎంలకు వాహనాలు

▶మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఇందుకోసం 'రెక్కలు' అనే పథకానికి శ్రీకారం చుట్టింది. దీనికింద వారికి సబ్సిడీతో వాహనాలు అందజేయనుంది.

ఒక్కో వాహనానికి రూ.10వేల సబ్సిడీ...

ఏఎన్‌ఎంలకు అందించే వాహనానికి ప్రభుత్వం రూ.10వేల సబ్సిడీని అందించనుంది. జిల్లా కలెక్టర్ తన నిధులనుంచి రూ.5వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. వీటికితోడు వాహన కంపెనీలు రూ.3వేల నుంచి 5వేల వరకు తగ్గింపు ఇచ్చేలా చొరవ తీసుకుంటున్నాయి. ఈమొత్తం పోనూ మిగతాది బ్యాంకుల ద్వారా రుణం అందించేలా ఏర్పాట్లుచేశారు. దీనిని నెలనెలా వాయిదా పద్ధతిలో బ్యాంకులకు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

250మందికి ప్రయోజనం...

జిల్లాలో 17ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, 155 వరకు ఉప కేంద్రాలున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీటి పరిధిలో సేవలందిస్తున్న 250 మంది ఏఎన్‌ఎంలకు ప్రయోజనం కలుగనున్నట్లు వైద్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వీరి నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇది పూర్తయిన తర్వాత వాహనాలను అందించనున్నారు.

మెరుగుపడనున్న సేవలు..

ఏఎన్‌ఎంలకు వాహనాలను సమకూర్చడంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపడే అవకాశాలున్నాయి. ప్రతిరోజు గ్రామాలకు వెళ్లడానికి వీరంతా బస్సులు, ఆటోలు, జీపుల మీదనే ఆధారపడతారు. ఇవి సమయానికి అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలకు సక్రమంగా సేవలను అందించలేకపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వాహనాలను అందిస్తుండడంతో రవాణాపరంగా ఇబ్బందులను అధిగమించి మెరుగైన వైద్య సేవలను అందించడానికి వీలుపడుతుందని ఏఎన్‌ఎంలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'డబుల్' వేగం పెంచాలి..



పనులు పరిశీలిస్తున్న జేసీ రాజేశం

గొల్లపల్లి(ధర్మపురి): డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాజేశం ఆదేశించారు. మండలంలోని చిల్వకోడూర్ ఎస్సీ కాలనీలో చేపడుతున్న ఇళ్లను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించండి బాంచెన్..

చిల్వకోడూర్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడానికి వచ్చిన జేసీ వద్ద కాలనీ వాసులు మొరపెట్టు కున్నారు. తాము డబుల్‌బెడ్ రూం ఇండ్లకు అర్హులైనప్పటికీ దక్కలేదని, సదరు ఇండ్ల స్థలంలో తాము గతంలో గుడిసెలు వేసుకొని నివసించేవారమన్నారు. ఇప్పుడు అక్కడి నుంచి ఖాళీ చేయించి ఇళ్లు లేకుండా చేశారన్నారు. కనీసం ఇళ్ల స్థలమైనా ఇప్పించాలని గ్రామానికి చెందిన ఒరగంటి శాంతవ్వ, ఒరగంటి చంద్రవ్వ, లక్ష్మీనర్సవ్వలు జేసీ కాళ్లపై పడి వేడుకున్నారు. అర్హులైన వారికి అన్ని విధాల న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పీఆర్‌ఏ రాహుల్, ఉప సర్పంచ్ ప్రవీణ్ ఉన్నారు.

అలరించిన ఎన్నీల ముచ్చట్లు



కోరుట్ల సినారె భవన్‌లో కవులు

కోరుట్లటౌన్: తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల సినారె కళాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ఎన్నీల ముచ్చట్లు.. కవి సమ్మేళనం అలరించింది. 30 మంది కవులు తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి బూర్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలు చింతం సునీత, విజయలక్ష్మి మార, పిస్సంశెట్టి కవిత, నాగారం ప్రకాశ్, కవులు తిరునగరి శ్రీనివాస్, తత్వాది కృష్ణశర్మ, రాస భూమయ్య, పోతుగంటి భూమగౌడ్, రుద్ర మాణిక్యం, రావికంటి పవన్‌కుమార్, కూరగాయల శ్రీహరి, శిరీష్, వెంకటరమణ, దామోదర్, ఎం.శ్రీనివాస్, రంజిత్‌కుమార్, సిహెచ్.శ్రీనివాస్, రాజగంగారాం, వెంకటేశ్వర్లు, పోలేశ్వర్‌చారి, విఠల్, నాగరాజు, దిలీప్, సంకోజి లక్ష్మి, లక్కరాజు శ్రీలక్ష్మి, ములాస్యం లావణ్య, రుద్రంగి కమల పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విద్యోత్సవంలో 'నవజ్యోతి'కి అవార్డు

కోరుట్లటౌన్: తెలంగాణ ఎడ్యుకేషనల్ సొసైటీ (టీఈఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని షాద్‌నగర్‌లో డిసెంబర్ 29,30న ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించారు. పోటీల్లో కోరుట్లలోని నవజ్యోతి పాఠశాలకు చెందిన 32మంది విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి, టీఈఎస్ చైర్మన్ బిబి బెంజమిన్ చేతులమీదుగా నవజ్యోతి స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సుకుమార్, సుజాత స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు.

చివరికి చింత

జగిత్యాలఅగ్రికల్చర్: ఎస్సారెస్పీ కింద జిల్లాలో 80వేల నుంచి లక్ష ఎకరాల్లో వరి సాగవుతుంది. ఎస్సారెస్పీ నీటితో 60 శాతం, మరో 40 శాతం వ్యవసాయ బావులు, బోర్ల ద్వారా పండిస్తున్నారు. ఇప్పటికే కాలువకు ముందు ఉన్న గ్రామాల్లో నాట్లు పూర్తవగా.. చివరన నారు మడులతోపాటు ప్రధాన పొలాలను సిద్ధం చేస్తున్నారు. నాట్లు వేసిన రైతులు ఆ పొలాలకు నీరు పెట్టేందుకు రెండో తడికోసం ఎదురు చూస్తున్నారు. కాలువ ముందు ఉన్న గ్రామాల రైతులు తమ పొలాలు పారినదే.. కిందకు ఒక్క చుక్క విడవమని తేల్చి చెబుతున్నారు. దీంతో గ్రామాల మధ్య గొడవలు ఉత్పన్నమవుతున్నాయి. తొలిదశలోనే ఎస్సారెస్పీ నీరు రాని పరిస్థితి ఉంటే.. ముందుముందు ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది.

కనిపించని షట్టర్లు..

జిల్లాలోని 18 మండలాల్లో ఒక్కటి, రెండు మండలాలను మినహాయిస్తే మిగతా ప్రాంతాలకు ఎస్సారెస్పీ నీరు పుష్కలంగా అందాల్సి ఉంది. జిల్లాలోని మొదటి కాలువ చివరి ఆయకట్టుకే నీరు రాని పరిస్థితి. కొన్ని గ్రామాల రైతులు తమ గ్రామాలకు నీరు తీసుకెళ్లేందుకు కాలువల్లో రాళ్లు పేర్చడం.. గండ్లు పెట్టి తీసుకెళ్తున్నా పట్టించుకోవడం లేదు. అధికారులు కేసులు పెడుతామని చెబుతన్నా ఎవరు గండ్లు పెట్టారన్న విషయం తేలడంలేదు. కాలువలకు షట్టర్లు లేకపోవడంతో నీరు అవసరం ఉన్న చోటుకు అందడంలేదు. అవసరంలేని చోట ఏరులై పారుతోంది. నీరంతా కాలువ ముందు తూములకు నీరు వెళ్తుండడం, మిగతా తూములకు, కాలువ కింది భాగానికి నీరు వెళ్లడంలేదు. దీంతో నీరంతా వృథా అవుతుండగా.. చివరన ఉన్న రైతులు జాగారం చేస్తున్నారు.

ఊడిపోయిన సిమెంట్ లైనింగ్‌లు

ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ నుంచి డిస్ట్రిబ్యూటరీలకు, అక్కడి నుంచి మైనర్ కాలువకు నీరువెళ్లాలి. డిస్ట్రిబ్యూటరీలో ఉన్న మైనర్‌కాలువల షట్టర్లు పగులగొట్టడం, కాలువలు పూడ్చివేయడంతో అసలు నీరు పొలాలకు వెళ్లే పరిస్థితి. సిమెంట్ లైనింగ్‌లు ఎక్కడికక్కడే ఊడిపోయాయి. కాలువలు రాళ్లు, రప్పలు, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. మైనర్ డిస్ట్రిబ్యూటరీలకు గేట్లులేవు, అడ్డంగా రాళ్లు వేస్తే కాని నీరు తూములోకి వెళ్లడంలేదు.

చివరి గ్రామాలకు అంతంతే..

ఏ కాలువ చివరి గ్రామాలు చూసినా నీరందడం గగనంగానే మారింది. ఎస్సారెస్పీ కాలువ ప్రారంభంలో ఉన్న ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌లోని చివరి గ్రామాలకే నీరు అందే పరిస్థితిలేదు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్, సారంగాపూర్ మండలంలోని చివరి గ్రామాలకు అందడంకష్టమే. జగిత్యాల మండలం గుట్రాజ్‌పల్లి, గొల్లపల్లి మండలం గంగాపూర్, వెంగళాపూర్, బీబీరాజ్‌పల్లి గ్రామాలకు వెళ్లడంలేదు. వెల్గటూర్ మండలం ఎండపల్లి, గుల్లకోట, పాత గూడూర్, ధర్మపురి మండలం జైనా, రాజారం, రాయపట్నం, పెగడపల్లి మండలం ఆరపల్లి, సుద్దపల్లి తదితర గ్రామాలకు అందడం గగనంగానే మారింది. సాగునీరు అందని చాలా గ్రామాల రైతులు వ్యవసాయ బావులకు మోటార్లు బిగించుకుని సాగుచేసుకుంటున్నారు. డీ- 63, 64, 51 కాలువల పరిధిలోని చివరి గ్రామాల రైతులకు నీళ్ల అందడం కష్టంగానే మారింది.

పర్యవేక్షణ శూన్యం..

ఎస్సారెస్పీ అధికారులు మాత్రం అన్ని ఎకరాలకు నీరు ఇస్తున్నామని కాకి లెక్కలు చెబుతున్నా కొన్ని కాలువలకు ఇప్పటికీ చుక్క నీరురాలేదు. డీ-63 పరిధిలోని గంగాపూర్, వెంగళాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలకు చుక్క నీరు రాలేదు. కాలువ నీటిపై ఎస్సారెస్పీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యంగా మారింది. ప్రస్తుతానికైతే గ్రామాల్లో నీటి సంఘాలు లేకుండా పోయాయి. ఎక్కడికక్కడ రైతులు కాలువలకు గండ్లు పెట్టడం, అక్రమంగా నీటిని మళ్లించడం, కాలువలను పూడ్చడం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. కాలువలపై చిన్నస్థాయి ఉద్యోగులైన లష్కర్లు మినహాయిస్తే ఉన్నతస్థాయి అధికారులు కనిపించిన దాఖలాలు లేవు.

అసలే ప్రాజెక్టులో నీరు అంతంతే...

ఎస్సారెస్పీలో నీరు పుష్కలంగా ఉంటే.. ఒక్క తడి కాకుంటే మరోనీటి తడి వస్తుందని రైతులు ఆశపడేవారు. అయితే నీరు ఎప్పుడు ఆపుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1076.00 అడుగులు(42.202 టీఎంసీలు) నీటి మట్టం ఉంది. గతేడాది ఇదే రోజు 1087.30అడుగులు(74.186 టీఎంసీలు) ఉన్నాయి. ప్రాజెక్టులోకి జూన్ నుంచి ఇప్పటివరకు 75.265 టీఎంసీలు రాగా, ప్రాజెక్టు నిండినప్పుడు మిడ్‌మానేరులోకి 14 టీఎంసీల నీటిని ఎస్సారెస్పీ నీటితో నింపారు. ఎస్సారెస్పీలోకి సింగూర్ నీటిని తరలిస్తామని ప్రభుత్వం చెప్పినా అక్కడి రైతులు అడ్డుచెప్పడంతో ఆపేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటితో పంటలను ఎలా కాపాడుతారనే విషయంపై రైతులకు దిగులు పట్టుకుంది.

'స్వచ్ఛ' దిశగా....

జగిత్యాల: పట్టణాల్లో పరిశుభ్రత పెంచేందుకు ఆరోగ్యకరమైన పోటీ నిర్వహించేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ 'స్వచ్ఛసర్వేక్షన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో ప్రతి మున్సిపాలిటీకి 4వేల మార్కులు కేటాయించారు. ఇందులో అత్యధిక మార్కులు సాధించిన బల్దియాలకు ర్యాంకులు కేటాయించి ప్రత్యేక నిధులు కేటాయించనున్నారు. జిల్లాలో జగిత్యాలతోపాటు కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలు సర్వేక్షన్‌లో చోటు సంపాదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. జగిత్యాల పాలకవర్గం ఇప్పటికే ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి..

సర్వేక్షన్‌లో చోటు లభించాలంటే ముఖ్యంగా పారిశుధ్యమే ప్రధానం. ఇందులో భాగంగా బల్దియాలో పాలకవర్గం చెత్తపడేసే వార్డులను గుర్తించి శుభ్ర పరిచి ముగ్గులు వేసి చెత్త పడవేయవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వాణిజ్య వ్యాపారాల ముందు చెత్త పడేయకుండా రోజుకు రెండుసార్లు కార్మికులతో ఉడ్చి డస్ట్‌బిన్స్‌లోనే చెత్త వేసేలా చర్యలు తీసుకుంటున్నారు. పట్టణం ఎప్పటికప్పుడు క్లీన్‌సిటీగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కువగా బల్దియాలో టాయిలెట్స్ లేకపోవడంతో పెట్రోల్‌బంక్‌ల్లో ఉండే వాటిని ప్రజలు వాడుకునేలా చూస్తున్నారు. అత్యధికంగా చెత్త పడేసే వార్డులను గుర్తించి అవగాహన కల్పించి చెత్తబుట్టలు సరిచేస్తున్నారు. తడి, పొడిచెత్తను వేరుచేసి వర్మికంపోస్ట్ తయారుచేసుకునేలా వివరిస్తున్నారు. పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి ఇంట్లో ఏ విధంగా పరిశుభ్రత ఉంచుకోవాలో అవగాహన కల్పిస్తున్నారు.

ప్రత్యేకమైన సిటిజన్ బడ్డీ యాప్..

బల్దియాలో సమస్యలు, పరిశుభ్రత కోసం ప్రత్యేక సిటిజన్‌బడ్డీ యాప్‌ను రూపొందించారు. లక్ష జనాభా ఉన్న బల్దియాలో 2వేల వరకు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే అత్యధిక మార్కులు పడనున్నాయి. కానీ ఇప్పటివరకు జగిత్యాల మున్సిపాలిటీలో 1200 మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. సుమారు 900 మంది సమస్యలను యాప్ ద్వారా పంపించగా.. 800 వరకు పరిష్కరించారు. ఈ యాప్‌తో త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు.

బల్దియాలో 'పురవాణి'

జగిత్యాల బల్దియాలో ప్రతీ బుధవారం పురవాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా వచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నారు. ఎక్కువగా వీధిలైట్లు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థపై దరఖాస్తులు వస్తున్నాయి. ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీలోనే ఏర్పాటు చేశారు.

4, 8 తేదీల్లో కేంద్రబృందం పర్యటన

పట్టణంలో పరిశుభ్రత ఎలా ఉంది.. బల్దియా ఎలాంటి చర్యలు చేపడుతుందని ఢిల్లీ బృందం పర్యటించనుంది. మెట్‌పల్లిలో ఈనెల 4న, కోరుట్లలో 8న, జగిత్యాలలో మార్చి 10లోపు పర్యటించనున్నారు. బల్దియా అధికారులు తప్పుడు రిపోర్ట్ అందజేస్తే మైనస్ మార్కులు ఇవ్వనున్నారు.

సర్వేక్షన్‌లో చోటు సంపాదిస్తాం



సర్వేక్షన్‌లో చోటు లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. మున్సిపల్ తరఫున ప్రత్యేకమైన సిటిజన్ బడ్డీ యాప్‌ను రూపొందించాం.

–విజయలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్, జగిత్యాల

మార్కుల కేటాయింపు ఇలా..

సిటీ ప్రొఫైల్‌పై 35 శాతం, టీం సభ్యులు పర్యవేక్షించి 30, పబ్లిక్ ఫీడ్‌బ్యాక్‌కు 35 శాతం మొత్తం 100 శాతం మార్కులు కేటాయించనున్నారు. ఇప్పటికే సిటీ ప్రొఫైల్‌ను బల్దియా వారు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు పంపించారు. ఇందులో ముఖ్యంగా పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛ కమిటీలు, పాఠశాలల్లో శుభ్రతపై ఎలా ఉన్నాయన్న దానిపై ప్రతిపాదనలు పంపించారు. కేంద్ర బృందం సభ్యులు సిటీ ప్రొఫైల్‌లో పంపిన వాటిని పర్యవేక్షించనున్నారు. ఒకవేళ పారిశుధ్యంపై సక్రమంగా ఉంటే 35 శాతం మార్కులు ఇవ్వనున్నారు. అనంతరం టీం సభ్యులు పర్యవేక్షణలో పనులను బట్టి మరో 30శాతం పబ్లిక్ ఫీడ్ బ్యాక్ తీసుకొని వాటికి 35 శాతం మొత్తం 100 శాతం మార్కులు కేటాయించనున్నారు.

స్వగ్రామంలో ఉపాధి లేక గల్ఫ్ వెళ్తే..అక్కడ సైతం పరిస్థితులు అనుకూలించలేదు. అప్పులు మీదపడడంతో స్వగ్రామానికి తిరిగొచ్చాడు. తనకున్న ఐదెక రాలకు మరో నాలుగెకరాలు కౌలుకు తీసు కుని సాగుచేస్తే దిగుబడి రాక అప్పులు కుప్పలయ్యాయి. వాటిని తీర్చే మార్గం లేక.. అప్పులవాళ్ల ఒత్తిళ్లు పెరగడంతో మనస్థాపా నికి గురైన యువరైతు ప్రాణాలు తీసుకు న్నాడు. ఒక్కగానొక్క కొడుకు దూరమై తల్లిదండ్రులు, భర్త దూరమై భార్య, తండ్రి ఇక లేడని చిన్నారి రోదనలు మిన్నంటాయి.





రోదిస్తున్న కుటుంబ సభ్యులు, ఇన్‌సెట్‌లో మృతుడు మహిపాల్‌(ఫైల్‌)

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

సారంగాపూర్‌లో విషాదం
- ఉపాధినివ్వని గల్ఫ్
- కలిసిరాని సాగు
- అప్పులు పెరిగి మనస్థాపంతో ఆత్మహత్య

సారంగాపూర్: అప్పుల బాధ భరించలేక జగిత్యాల జిల్లా సారంగాపూర్‌కు చెందిన యువ రైతు అత్తిని మహిపాల్‌(30) ఆత్మహత్య చేసుకున్నాడు. మహిపాల్‌ ఆత్మహత్యతో వారి కుటుంబం రోడ్డుపాలైంది. గ్రామానికి చెందిన అత్తిని భూమయ్య, లక్ష్మి దంపతులకు మహిపాల్‌ ఒక్కగానొక్క కుమారుడు. జీవనోపాధి నిమిత్తం రెండుసార్లు దుబాయ్‌ వెళ్లి వచ్చాయి. అక్కడ కూడా సరిగ్గా ఉపాధి దొరక్కపోవడంతో ఏడాది క్రితం స్వగ్రామానికి తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటున్నాడు. తనకున్న ఐదెకరాలతోపాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకుని వరి, పత్తి సాగు చేస్తున్నాడు. ఖరీఫ్‌లో రూ.2లక్షలు వెచ్చించి వ్యవసాయబావి తవ్వించాడు. గత ఖరీఫ్‌లో సన్నరకాలు వేయగా.. దోమపాటు ఆశించి ఎకరాకు ఏడు క్వింటాళ్ల దిగుబడి రాలేదు. కనీసం పెట్టుబడి కూడా మిగలలేదు. దీంతో అప్పులు దాదాపు రూ.5లక్షల వరకు చేరాయి. అప్పుల విషయంపై మహిపాల్‌ తరచూ భార్య రజిత, తల్లితండ్రులతో చర్చిస్తూ ఆందోళన చెందేవాడు. రబీలో కౌలుకు తీసుకున్న నాలుగెకరాల్లో వరినాట్లు పూర్తిచేశాడు. మంగళవారం భార్య రజితను తన తల్లిగారింటికి పంపించాడు. అప్పుల ఇచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు పెరగడంతో మంగళవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి పడుకున్నాడు. ఉదయం ఏడుగంటలైన నిద్రలేవకపోవడంతో తల్లిదండ్రులు తలుపుల గడియ తొలగించి చూడగా విగతజీవిగా కనిపించాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వలీబేగ్‌ తెలిపారు. మహిపాల్‌కు తొమ్మిదేళ్ల కుమారుడు రాజు ఉన్నాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీఆర్‌ఎస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్‌ ఫోన్‌లో పరామర్శించారు.

చెల్లని చెక్‌ ఇచ్చిన వ్యక్తికి జైలు

కరీంనగర్‌లీగల్: చెల్లని చెక్‌ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగికి ఆరు నెలల జైలుశిక్షతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ కరీంనగర్‌ స్పెషల్‌ జ్యుడీషియల్‌ మెజిస్ట్రేట్‌ కె.రాజన్న తీర్పు చెప్పారు. కరీంనగర్‌లోని సిక్‌వాడికి చెందిన సర్దార్‌ రాజ్‌పాల్‌సింగ్‌ ఎల్‌ఎండీకాలనీలోని సీనియర్‌ ఇంజినీర్‌ కాలనీలో విధులు నిర్వర్తిస్తున్న బుర్ర శ్రీనివాస్‌ పరిచయస్తులు. 2008 మార్చి 28న శ్రీనివాస్‌ రూ.లక్ష అప్పుగా రాజ్‌పాల్‌సింగ్‌ వద్ద తీసుకుని పత్రం రాసి ఇచ్చాడు. తర్వాత కొన్ని రోజులకు అప్పు చెల్లించాలని కోరగా రూ.1.50లోలకు శ్రీనివాస్‌ చెక్‌ ఇచ్చాడు. చెక్కును రాజ్‌పాల్‌సింగ్‌ తన ఖాతాలో వేసుకోగా శ్రీనివాస్‌ ఖాతాలో సరిపడా డబ్బులు లేవని తిరిగి ఇచ్చాడు. చెక్‌ చెల్లకపోవడంతో నోటీస్‌ పంపించగా శ్రీనివాస్‌ నుంచి స్పందన రాలేదు. దీనిపై రాజ్‌పాల్‌సింగ్‌ కోర్టులో ఫిర్యాదు చేశాడు. ఇరువర్గాల సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి బుధవారం నిందితుడైన శ్రీనివాస్‌కు ఆరు నెలల జైలుతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా సొమ్ము నుంచి రూ.25వేలు ఫిర్యాదుదారునికి నష్టపరిహారంగా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

భవనం పైనుంచి పడి ఒకరు మృతి

కరీంనగర్‌క్రైం: కరీంనగర్‌ జిల్లా సైదాపూర్‌ మండలం లింగాల దుద్దెనపల్లికి చెందిన దూల శంకర్‌(49) సెంట్రింగ్‌ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి మృతిచెందాడు. కరీంనగర్‌లోని కార్ఖానగడ్డ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో సెంట్రింగ్‌ పనులు చేస్తున్నాడు. మంగళవారం వాటికి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్‌ ఇన్‌స్పెక్టర్‌ విజయకుమార్‌ తెలిపారు.

భారీగా గుట్కా పట్టివేత

- రూ.3లక్షల గుట్కాస్వాధీనం
- ఒకరి అరెస్టు



స్వాధీనం చేసుకున్న గుట్కాతో టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు

కరీంనగర్‌క్రైం: టాస్క్‌ఫోర్స్‌ పోలీసుల దాడిలో బుధవారం భారీ ఎత్తున గుట్కా లభించింది. కొద్దినెలలుగా జగిత్యాల నుంచి కరీంనగర్‌కు గుట్కా రవాణా అవుతుందనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్‌ నిఘా ఉంచింది. బుధవారం రాత్రి పక్కా సమాచారంతో టూటౌన్‌ పోలీసులు, టాస్క్‌ఫోర్స్‌ అధికారులు వాహనాల తనిఖీతోపాటు పెట్రోలింగ్‌ నిర్వహించారు. పెట్రోలింగ్‌ చేస్తున్న టాస్క్‌ఫోర్స్‌ బృందానికి కరీంనగర్‌లోని శివ థియేటర్‌ సమీపంలో ఒకరు అనుమానాస్పదంగా కనిపించాడు. అతన్ని ప్రశ్నించేందుకు పోలీసులు వాహనం దిగగానే గమనించి సదరు వ్యక్తి తన వద్ద ఉన్న సంచులను వదిలీ పరారయ్యాడు. వెంటపడి పట్టుకుని, బస్తాలను పరిశీలించగా గుట్కా ఉత్పత్తులు కనిపించాయి. 18 బస్తాలతోపాటు అతన్ని అదుపులోకి తీసుకుని విచారింగా నిర్మల్‌ జిల్లా ఖానాపూర్‌కు చెందిన దొంతల అక్షయ్‌కుమార్‌గా నిర్ధారణకు అయ్యింది. ఆదిలాబాద్‌ జిల్లా జన్నారం గ్రామానికి చెందిన శేఖర్‌ నుంచి గుట్కా కొనుగోలు చేసి కరీంనగర్‌కు సరఫరా చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు అక్షయ్‌కుమార్‌తోపాటు శేఖర్‌పై కరీంనగర్‌ టూటౌన్‌ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్‌ సీఐలు శ్రీనివాసరావు, కిరణ్‌, టూటౌన్‌ సీఐ మహేశ్‌, ఎస్సై నాగరాజు, టాస్క్‌ఫోర్స్‌ సిబ్బందిని సీపీ అభినందించారు.

ఒకరి ఆత్మహత్య

జగిత్యాలక్రైం: జగిత్యాల మండలం టీఆర్‌నగర్‌ గ్రామానికి చెందిన కోటగిరి జగదీశ్వర్‌(56) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టీఆర్‌నగర్‌కు చెందిన కోటగిరి జగదీశ్వర్‌ రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా తలకు బలమైన గాయాలుకాగా, కాలు, చెయ్యి సక్రమంగా పనిచేయడం లేదు. దీంతో ఇంటి వద్ద ఉంటున్న జగదీశ్వర్‌ మనస్థాపానికి గురై బుధవారం ఉదయం ఇంటి వెనుక ఉన్న బాత్‌రూం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు వంశీ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్‌ తెలిపారు.

కారును ఢీకొట్టిన లారీ

- ఒకరు మృతి

కరీంనగర్‌క్రైం: కరీంనగర్‌ మండలం జూబ్లినగర్‌ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన గిరిమల్ల రాజేంద్రప్రసాద్‌(34) మృతిచెందాడు. రాజేంద్రప్రసాద్‌ కరీంనగర్‌ మండలం తీగలగుట్టపల్లిలో నివసిస్తున్నాడు. బుధవారం సోదరుడు సుధీర్‌తో కలిసి కారులో మంచిర్యాల వెళ్తుండగా జూబ్లినగర్‌ వద్ద వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేంద్రప్రసాద్‌, అతని అన్న సుధీర్‌కుమార్‌ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజేంద్రప్రసాద్‌ మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్‌రూరల్‌ సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

వేలిముద్రలు సేకరించిన పోలీసులు

జగిత్యాలక్రైం: జగిత్యాలలోని కృష్ణానగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడ్డారు. అల్లె రమేశ్‌కు చెందిన ఇంట్లో దొంగలు పడి రూ.13వేల నగదు, 1.75 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. క్లూస్‌ టీం సభ్యులు, ఎస్సై రాజు వేలిముద్రలు సేకరించారు. కృష్ణానగర్‌లో నివాసం ఉండే అల్లె రమేశ్‌ మంగళవారం తన ఇంటికి తాళం వేసి జాబితాపూర్‌లోని బంధువుల వద్దకు వెళ్లాడు. బుధవారం తిరిగి వచ్చేసరికి బీరువాలో ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో పట్టణ పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి వేలిముద్రలు సేకరించారు.



దొంగలు చిందరవందర చేసిన వస్తువులు

బాలుడిని చిదిమేసిన ఆటో

గొల్లపల్లి(వెల్గటూర్): మండలంలోని కొత్తపేటలో ట్రాలీఆటో ఢీకొని చిన్నారి కొత్తపల్లి నితిక్‌(2) దుర్మరణం చెందాడు. గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌ కొడుకు నితిక్‌ బుధవారం రోడ్డుపై నిల్చొని ఉన్నాడు. జగిత్యాలకు చెందిన సిగిరి రాజు తన ట్రాలీఆటోలో కుర్చీలు విక్రయించేందుకు గ్రామానికి వచ్చాడు. ఇద్దరు మహిళలు కుర్చీలు కొనుగోలు చేసిన అనంతరం రాజు తన ఆటోను వెనుకకు తీసుకున్నాడు. అతివేగంగా వెనుకకు తీసుకుంటున్న క్రమంలో వెనుకాలే ఉన్న బాలుడు నితిక్‌ని ఢీకొట్టింది. తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు కరీంనగర్‌ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. చిన్నారి మృతికి కారకుడైన రాజుపై చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి విజయ్‌కుమార్‌ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నితిక్‌ మృతదేహం

87 మంది మందుబాబులకు జైలు

కరీంనగర్‌క్రైం: కరీంనగర్‌ కమిషనరేట్‌ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ 87 మంది మందుబాబులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. 87 మందిలో 21 మందికి రెండు నుంచి 4 రోజుల వరకూ జైలు విధించగా మరో 66 మందికి జరిమానాలు విధించారు. మొత్తంగా 87 మందికి కలిపి రూ.1,21,900 జరిమానా చెల్లించాలని తీర్పుచెప్పారు.

శతాధిక వృద్ధురాలు మృతి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లికి చెందిన ఆకునూరి వెంకటమ్మ(108) చలి తీవ్రతతను తట్టుకోలేక బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి భర్త మల్లయ్య 1992లో అనారోగ్యంతో చనిపోయాడు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.



వెంకటమ్మ(ఫైల్‌)

గురువారం । జనవరి । 4 । 2018 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.8°/12.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు	– 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	– 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– 10 ఖాళీ ఉన్నాయి
సేవలు	
సహస్ర దీపాలంకరణ	– 240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 200 ఖాళీ ఉన్నాయి
గురువారం ప్రత్యేక సేవ	– తిరుప్పావడ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 8 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	18	750
నందీశ్వర సాధారణ	41	350
రాజేశ్వరపురం ఏసీ	01	750
రాజేశ్వరపురం సాధారాణ	05	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం	26	200
శివపురం	38	150
శంకరపురం	61	50

లడ్డూ ప్రసాదం, పులిహోరా, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	170			- కరీంనగర్



Padi-Panta

వరిలో లద్దె పురుగు..

వరికి కాండం తొలుచు పురుగు బెడద

- నారుమడి నుంచే ఉధృతి
- సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

వీణవంక(హుజూరాబాద్): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రబీ సాగు ఉపందుకుంది. ఇప్పటికే వరినాట్లు వేస్తున్నారు. వరిపైరుపై దాడి చేసే చీడపీడల్లో కాండం తొలుచు పురుగు అతి ప్రమాదకరమైనది. దీని ఉధృతి నారుమడి నుంచే అధికంగా ఉంటుంది. గింజపాలు పోసే వరకు పంటను నష్ట పరుస్తుంది. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగును నివారించి, పంటను కాపాడుకోవచ్చని వీణవంక వ్యవసాయాధికారి హరిత సూచిస్తున్నారు.



హరిత, ఏవో

తల్లిరెక్క పురుగు

తల్లి రెక్కల పురుగు ముదురు గోధుమరంగులో ఉంటుంది. రెక్కల మధ్యలో నల్లని మచ్చ, ఉదరం చివరన పట్టు లాంటి వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. నారుమడిలోనూ పంట వేసిన తర్వాత ఆకుల చివర పైభాగాన గుడ్లు పెట్టి వాటిని తన వెంట్రుకల కింద కప్పుతుంది. ఒక్కో సమదాయంలో 15– 80 గుడ్లు ఉంటాయి. తల్లి పురుగు 150– 300 వరకు గుడ్లు పెడుతుంది. ఈ గుడ్ల నుంచి 5– 8రోజుల్లో పిల్ల(లద్దె)పురుగులు బయటకు వస్తాయి. లద్దె పురుగు పసుపు కలిపిన తెలుపు రంగులోనూ, తలభాగం నారింజ రంగులో ఉంటుంది.

లద్దె పురుగు వృద్ధి..

లద్దె పురుగులు 4– 8 దశల్లో వృద్ధి చెందుతాయి. 30– 40 రోజుల్లో లార్వాదశను పూర్తి చేసుకుంటాయి. పిల్ల పురుగులు గుంపులుగా మొక్క పైభాగాన చేరి అక్కడి నుంచి గాలి, నీరు ద్వారా ఇతర మొక్కలకు చేరుకుంటాయి. సోకిన రెండు రోజుల్లో ఆకు తొడిమను గోకి తింటాయి, రెండో దశ నుంచి ఆకులను కత్తిరించి తమ చుట్టూ గొడుగులా చుట్టుకుంటాయి. ఉష్ణోగ్రత ఎక్కవగా ఉన్నప్పుడు ఈ పురుగు త్వరగా వృద్ధి చెందుతాయి. వాతావరణం అనుకూలంగా ఉంటే 6– 10 రోజుల్లో కోశస్థ దశ నుంచి రెక్కల పురుగుగా బయటకు వస్తుంది. కాండం తొలుచు పురుగు జీవిత కాలం కనీసం 50– 68రోజులు ఉంటుంది.



నారుమడి

చేనును ఇలా నష్టపరుస్తుంది..

లద్దె పురుగు నారుమడిలో కాండాన్ని తొలుస్తుంది. దీంతో నారు ఎరుపు రంగులోకి మారి చనిపోతుంది. పైరులో అయితే కాండం లోపలికి చేరి కణజాలాన్ని తినేస్తుంది. దీంతో మొవ్వ ఎండిపోతుంది. దీన్నే ఊసతిరుగుడు రోగం అంటారు. మొవ్వును లాగితే తేలికగా వస్తుంది. దీని ఉధృతి ఎక్కువగా పైరు చిరుపొట్టలో ఉన్నప్పుడు సోకుతుంది. తద్వారా గింజ తాలు గింజలుగా మారి దిగుబడి తగ్గుతుంది.

నివారణ చర్యలు..

నారుమడి దశలో ఉన్నప్పుడు పురుగులు కనిపిస్తే నాటు వేయడానికి వారంరోజుల ముందు మడిలో నీరు పలుచగా పెట్టి 160గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను చల్లాలి. లేకుంటే లీటరు నీటికి 2మిల్లీ లీటర్ల క్లోరిపైరిఫాస్ పిచికారీ చేయాలి. నాటు వేసేటప్పుడు నారు కొసలు తుంచి వేయాలి. నత్రజని వాడకంలోనూ సమతూల్యత పాటించాలి. పైరు పిలక దశలో ఉన్నప్పుడు ఐదు శాతం చనిపోయిన మొవ్వులు కనిపిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. లీటరు నీటికి 2.5మి.లీ క్లోరిపైరిఫాస్ లేదా 2మి.లీ మోనోక్రోటోఫాస్‌ను పిచికారీ చేయాలి. నాటు వేసిన 15– 25 రోజుల మధ్య ఎకరాకు 10కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను వేసుకోవాలి.




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	140	170

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
జగిత్యాల : 97053 46639
జగిత్యాల రూరల్ : 96034 62574
జగిత్యాలజోన్/అగ్రికల్చర్ : 97053 46640
జగిత్యాలటౌన్ : 96767 63659
సారంగాపూర్ : 94901 83613
రాయికల్ : 94400 78781
మేడిపల్లి : 97053 46649
బీర్‌పూర్ : 81795 58285





జగిత్యాల: పట్టణానికి మంచినీరు సరఫరా చేసే మెయిన్ పైప్ లీకేజీ అవుతుంది. దీంతో మంచినీరు వృధాగా పోతోంది. పాత పైపులు ఎన్నిసార్లు మరమ్మతులు చేపట్టినా లీకేజీ అవుతున్నాయి. నూతన పైపులు వేయాలి. - శ్రీపతిరావు, జగిత్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

న్యూస్ బాక్స్

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

బీర్‌పూర్: మండల కేంద్రానికి చెందిన ఐదుగురికి కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. గ్రామానికి చెందిన బండారి వినోద, బీర్నేని పద్మ, కస్తూరి భాగ్యకు రూ.75116, ముత్తినేని రాజవ్వ, తాడుక లక్ష్మికి రూ.51వేల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనపల్లి అనిత, ఎంపీటీసీ మసర్తి జమున, ఉపసర్పంచ్ బైరవేణి అంజనేయులు, వీఆర్వో సంజీవ్, కారోబార్ మల్లేశ్ పాల్గొన్నారు.

వంటగదుల నిర్మాణాలు పూర్తిచేయాలి

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్మిస్తున్న వంటగదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో హరికిషన్ సూచించారు. బుధవారం గ్రీన్‌డేలో భాగంగా అన్ని గ్రామాల్లో మొక్కలకు నీరు పోసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాచారం, కల్వకోట గ్రామాల్లో నిర్మిస్తున్న వంట గదులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో గంగలక్ష్మణ్, సర్పంచ్ కొప్పెర రాధలతో పాటు ఆయా గ్రామాలలో దత్తత అధికారులు, అంగన్‌వాడీలు, వీసీవోలు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం పనులను వేగవంతం చేయాలి

రాయికల్: డబుల్ బెడ్‌రూం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీపీ పడాల పూర్ణిమ అన్నారు. మండలంలోని కట్కాపూర్ గ్రామంలో బుధవారం డబుల్‌బెడ్‌రూం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ, డీఈ శంకరయ్య, ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.

పురవాణిని సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల: పట్టణంలోని ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా పురవాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ప్రతి బుధవారం పురవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 దరఖాస్తులు రాగా వెనువెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రం శివారులో ప్రధాన రహదారుల వెంట మున్సిపల్ శాఖ చెత్త వేయవద్దని బోర్డులు పెట్టినా వ్యాపారులు, చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు, వ్యర్థ పదార్థాలను రోడ్లకు ఇరువైపులా పడేస్తుండటంతో భరించలేని దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ శాఖ ముందస్తుగా చర్యలు చేపట్టినా వ్యర్థాలు పడేసేవారు రాత్రివేళల్లో పడేస్తుండటంతో మున్సిపల్ శాఖ అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు.



జిల్లా కేంద్రం శివారులో

దుర్వాసన

- పేరుకుపోతున్న వ్యర్థపదార్థాలు
- బోర్డులు పెట్టినా ఫలితం శూన్యం

కంపుకొడుతోంది..

పట్టణ శివారులోని గాంధీనగర్, స్వప్న దాబా ప్రాంతంలో, ధర్మపురి రోడ్‌లో ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో, గొల్లపల్లి రోడ్‌లో తిమ్మాపూర్ ప్రాంతంలో, కండ్లపల్లి రోడ్ శంకులపల్లి ప్రాంతంలో, కరీంనగర్ రోడ్‌లో ధరూర్ శివారులో రాత్రివేళల్లో వ్యర్థ పదార్థాలు వేస్తుండటంతో వాహనదారులతో పాటు రహదారి వెంట వెళ్లేవారికి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో వాటిని కుక్కలు, పందులు పీక్కుతినడంతో వ్యర్థాలు రోడ్డుపైనకు రావడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

ప్రయత్నాలన్నీ విఫలం

రోడ్డుకు ఇరువైపులా చెత్త వేయవద్దని, చెత్త వేసిన వారికి రూ.5 వేలు జరిమానా విధిస్తామని మున్సిపల్ శాఖ బోర్డులు పెట్టినా వ్యర్థ పదార్థాలు పడేయడం ఆగడం లేదు. మున్సిపల్ శాఖ చెత్తను గుర్తించి తొలగిస్తున్న తిరిగి మళ్లీ వ్యర్థ పదార్థాలు పడేస్తుండటంతో తల పట్టుకుంటున్నారు. రాత్రివేళల్లో కూడ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గస్తీ ఏర్పాటు చేసి చెత్త పడేసే వారిని గుర్తించి వారికి జరిమానా విధిస్తేగానీ రోడ్డుకు ఇరువైపులా చెత్తను నివారించడం కష్టంగా మారింది.

నియంత్రణ లేదు



శివారు ప్రాంతంలో చికెన్, మటన్ సెంటర్ల నిర్వాహకులు, కొబ్బరిబొండాల నిర్వాహకులు వ్యర్థ పదార్థాలను రాత్రివేళల్లో తీసుకువచ్చి పట్టణ శివారులో పడేస్తున్నారు. మున్సిపల్ అధికారులు చెత్త పడేయకుండా సత్వర చర్యలు తీసుకోవాలి.

- ధర్మరాజు, తిమ్మాపూర్

జరిమానాలు విధిస్తాం



జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా రాత్రి వేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తచెదారం వదిలిపెడుతున్నారు. వారిని గుర్తించి ఇప్పటికే జరిమానాలు విధించాం. రానున్న రోజుల్లో చెత్త వేసేవారికి భారీ జరిమానాలు విధిస్తాం.

- సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

రొమ్ము క్యాన్సర్‌తో జాగ్రత్త

జగిత్యాలరూరల్: మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని మోతె సబ్ సెంటర్‌లో రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్‌పై బుధవారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40ఏళ్లు దాటిన మహిళలు రొమ్ము గర్భసంచి స్క్రీనింగ్ చేయించుకోవాలని, క్యాన్సర్ నివారణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సుమారు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ శ్రీరాముల గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామ్, శ్రీధర్, ఏఎన్ఎం ఫహీమ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో జైపాల్‌రెడ్డి

లోకల్ వాయిస్

ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలి

జగిత్యాలరూరల్: నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న అడవుల్లో ఉన్న వాగుల నుంచి అక్రమంగా అటవీశాఖ అధికారుల కళ్లుగప్పి ఇసుకను తరలిస్తున్నారు. దీంతో అడవుల్లో వాగుల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతంలో ఉన్న వాగుల నుంచి ఇసుక తరలింపును అడ్డుకోవాలి.



- శ్రీనివాస్, హబ్సీపూర్

పుత్రకామేష్టి యాగం



యాగంలో పాల్గొన్న దంపతులు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్స్వామీజీ ఆధ్వర్యంలో పుత్రకామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రం నాడు ఈ యాగం చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. యాగంలో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పంటల హబ్‌గా తెలంగాణ

- లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.247కోట్లు నాబార్డ్‌తో రుణం
- రాష్ట్రంలో 1350 ఎకరాల పాలిహౌస్ సాగు
- హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి



బీరకాయ పంటను పరిశీలిస్తున్న హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి

సుల్తానాబాద్: పసుపు, మిర్చి విదేశాలకు సరఫరా చేసే స్థాయికి తెలంగాణ చేరిందని హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టెపల్లిలో పాలిహౌస్ ఏర్పాటు చేసిన రైతు సుగుణాకర్ క్షేత్రాన్ని బుధవారం పరిశీలించారు. తెలంగాణ పంటల హబ్‌గా ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు.

వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సాగవుతున్న పసుపు, మిర్చి పంటలను అరబ్ దేశాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మైక్రోఇరిగేషన్ ద్వారా సాగుకు(లిఫ్ట్ ఇరిగేషన్) రూ.247కోట్లు రుణం తీసుకొని రైతులకు అందిస్తున్నామన్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీతో ఈ పథకాన్ని ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. ఆధార్‌కార్డుతోపాటు పట్టాదారు పాసుపుస్తకంతో దరఖాస్తు చేసుకుంటే మూడు నెలల్లోగా రైతుల సెల్‌ఫోన్‌కు మెసేజ్‌లు వస్తాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 25వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 1350 ఎకరాల్లో పాలిహౌస్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 95శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. హైదరాబాద్ చుట్టూపక్కల ప్రాంతాల్లోని రైతులు పూలతోటల సాగుతో రూ.లక్ష వరకు ఆదాయం గడిస్తున్నారన్నారు. సక్రమంగా పనిచేయని హార్టికల్చర్ ఏపీడీ జ్యోతి నెల వేతనం నిలుపుదల చేసి రైతు సుగుణాకర్‌కు అందివ్వాలని సూచించారు. ఏడీహెచ్ మదుసూధన్, డీడీహెచ్ బండారి శ్రీనివాస్, డీడీవో దేవేందర్‌రావు, ఏపీడీ జ్యోతి, హెచ్‌వోలు శ్యామ్, జ్యోతి, శ్రీకాంత్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

వేములవాడ: వేములవాడ, గంగాధర ప్రాంతాల రైతులకు ఎల్లంపల్లి ద్వారా సాగునీరందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదని, ఇందుకు క్రాప్‌హాలిడేగా ప్రకటించి రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం రాజన్నను దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. వేములవాడకు వచ్చే రైతులకు కనీసం తాగునీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవుపలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

ఎస్సారార్ విద్యార్థి నరేశ్ జేఆర్‌ఎఫ్‌కు ఎంపిక



నరేశ్(ఫైల్)

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల ఎంఏ తెలుగు విద్యార్థి నరేశ్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిర్వహించిన పరీక్షలో జేఆర్‌ఎఫ్(జూనియర్స్ రీసెర్చ్ ఫెలోషిప్)కు ఎంపికైనట్లు కళాశాల తెలుగు విభాగం అధిపతి కొత్తిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. యూజీసీ గత నవంబర్‌లో పరీక్షలను నిర్వహించగా మంగళవారం ఫలితాలు విడుదలయ్యాయి. నెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జేఆర్‌ఎఫ్‌కు ఎంపికచేస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పరిశోధనలు చేయడానికి మూడేళ్లకాలానికి గాను నెలకు రూ.32,500 ఫెలోషిప్, చివరి సంవత్సరం సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు నెలకు రూ.35,750 చెల్లిస్తుందని తెలిపారు. దీంతోపాటు ఏటా కాంటిజెన్సి కూడా చెల్లిస్తుందని వివరించారు. నరేశ్ ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ నితిన్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు పోటీలు



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు

రామగుండం: ఈనెల 9 నుంచి 12 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి మహిళా తెలంగాణ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ముందస్తుగా ఎంపిక కసరత్తు రామగుండంలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం రామగుండంలో జెన్‌కో గ్రౌండ్‌కు కరీంనగర్, పెద్దపల్లి, మంథని, రామగుండం ప్రాంతాలకు చెందిన మహిళా ఫుట్‌బాల్ టీంలకు పోటీలను జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ఎంపిక చేయనున్నారు. క్రీడాకారులను రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల నిర్వహణలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుల పోశం, జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, అసోసియేషన్ కార్యదర్శి గణపతి, ఉపాధ్యక్షుడు నాయుడు, కోశాధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తుల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్‌లీగల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఐదు న్యాయస్థానాల్లో స్పెషల్ జ్యుడీషియల్ సెకాండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉద్యోగాల భర్తీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బుధవారం నోటిఫికేషన్ జారీచేశారు. కరీంనగర్, హుజూరాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి న్యాయస్థానాల్లో స్పెషల్ జ్యుడీషియల్ సెకాండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉద్యోగాలకు ఫిబ్రవరి 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఐదేళ్లపాటు విధులు నిర్వర్తించి 45 యేళ్లు పైబడి ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో లేనివారు, న్యాయవాద పట్టా గల విశ్రాంత గెజిటెడ్ అధికారులు, పబ్లిక్‌సరీ్వస్ కమిషన్ నిర్వహించిన క్రిమినల్ జ్యుడీషియల్ టెస్ట్‌లో ఉత్తీర్ణులై 65యేళ్లు దాటని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన మెజిస్ట్రేట్‌లు 65 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పదవిలో కొనసాగవచ్చని తెలిపారు.

రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్ సాహితీ గౌతమి ఆధ్వర్యంలో ఏటా ప్రదానం చేసే చింతల లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి పురస్కారానికి 2017 సంవత్సరానికి గాను మహిళా కథకుల నుంచి కథా సంకలనాలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్ సీహెచ్.సంపత్, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దాస్యం సేనాధిపతి, గాజుల రవీందర్ తెలిపారు. 2015, 2016, 2017 సంవత్సరాలలో వెలువరించిన కథా సంకలనాల నాలుగు ప్రతులను ఈనెల 25లోగా పంపించాలన్నారు. పురస్కారం కింద రూ.5వేల నగదు, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440525544లో సంప్రదించాలని సూచించారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.


కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.



పన్ను మినహాయింపునకు

ఉత్తమమార్గాలు

ప్రయోజనం..

“ జ్యోతినగర్(రామగుండం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18) ముగింపునకు వచ్చేస్తోంది. ఆదాయపన్ను పరిధిలోకి వచ్చే వారంతా ఇప్పటికే చాలావరకూ పన్ను మినహాయింపులకు పెట్టుబడి పెట్టి ఉండాలి. వేతనజీవులు పన్ను ప్రణాళికను ఇప్పటినుంచే వేసుకోవాలి. దీంతో అసలు పన్ను లేకుండా/తక్కువ పన్నుతో రిటర్నులను ఫైల్ చేయవచ్చు. ఇలా వేతన ఉద్యోగులకు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న పలు మార్గాలున్నాయి. అవి...

పిల్లల చదువుల ఫీజులు..

చదువులు ఖరీదైపోయాయి. పిల్లల ఫీజులు లక్షల్లో చెల్లిస్తున్నారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ మినహాయింపు నిస్తుంది. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపునకు క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఇంటి అద్దె పన్ను మినహాయింపు

కంపెనీ వసతి కల్పించకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఉంటూ ఉద్యోగాలు చేస్తున్నవారికి పన్ను మినహాయింపు పొందవచ్చు.

- మీ మొత్తం ఆదాయంలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు పొందవచ్చు.
- యాజమాన్యం ఇస్తున్న హెచ్ఆర్ఏ
- బేసిక్ శాలరీలో 40 శాతం+డీఏ
- చెల్లించిన ఇంటి అద్దె, 10 శాతం బేసిక్ శాలరీ+డీఏ

గృహ రుణం చెల్లింపు ద్వారా..

సొంత ఇంటి కోసం బ్యాంకులో అప్పు తీసుకుంటే చెల్లించే ఈఎంఐల ద్వారా పన్ను తగ్గించుకోవచ్చు. చెల్లించే అసలు, వడ్డీకి సంబంధించి వాయిదాల్లో కొంత వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. వడ్డీకి సెక్షన్ 24 కింద, చెల్లించే అసలుకు 80సీ కింద మినహాయింపు పొందొచ్చు. కొత్తగా ఇంటిని కొంటున్నట్లయితే/మొదటిసారి కొన్న గృహ రుణం చెల్లిస్తున్నట్లయితే ఎక్కువ మొత్తంలో పన్ను ఆదా చేసుకోవచ్చు.

విద్యారుణ ఈఎంఐలు..

ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారు. ట్యూషన్ ఫీజులకు పన్ను మినహాయింపున్నట్లే విద్యారుణానికి చెల్లించే ఈఎంఐలకు సైతం పన్ను మినహాయింపు ఉంటుంది.

విహారయాత్రల ఖర్చులు..

మీకు వచ్చే వేతనం పన్ను మినహాయించే వాటిలో ఎల్టీసీ కూడా ఉంటుంది. ఎల్టీసీ బ్లాక్ ఇయర్ 2014- 17 మధ్య ఉంది. నాలుగేళ్లలో రెండు సార్లు ఎల్టీసీఏ లేదా ఎల్టీసీ మినహాయింపు పొందవచ్చు. యాజమాన్యం ఇచ్చిన ఎల్టీసీఏ ఖర్చుల మేరకు పన్ను మినహాయింపులకు క్లయిం చేయొచ్చు.

వైద్య ఖర్చులు..

వైద్య ఖర్చులు నిత్య జీవితంలో వెచ్చించే ఖర్చుల్లో భాగమైంది. దీని నుంచి స్వాంతన పొందేందుకు ఆరోగ్య బీమా, ముందస్తు వైద్య పరీక్షలకు సంబంధించి అయ్యే ఖర్చులను పన్ను మినహాయింపు కింద చూపించొచ్చు. ఈ విధంగా రూ.60 వేల వరకు మినహాయింపు పొందొచ్చు.

జీవిత బీమా..

పెట్టుబడి కోణంలో కాకుండా రిస్క్ కవరేజ్ కలిప్పంచేందుకు ఉపయో గపడే జీవిత బీమా సైతం ఆదాయ పన్ను మినహాయింపు కోసం అర్హత కలిగి ఉంది. సెక్షన్ 80సీ కింద కట్టే ప్రీమియంకు సంబంధించి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు కోరవచ్చు.

ఈపీఎఫ్..

పలు కంపెనీలు ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. పీఎఫ్ రూపంలో వేతనంలో మినహాయించే ధనాన్ని 80సీ కింద మినహాయింపు చూపించొచ్చు.

పీపీఎఫ్..

ఈపీఎఫ్ కాకుండా తక్కువ రిస్క్ తీసుకుంటూ దీర్ఘకాల పొదుపు చేయాలనుకునే వారికి పీపీఎఫ్ మరో మార్గ. పదిహేనేళ్ల పాటు మీ పెట్టుబడులను కొనసాగించవచ్చు. ఇది ఒక సంప్రదాయ పెట్టుబడి మార్గం. దాదాపు 8 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు.

సుకన్య సమృద్ధి యోజన

కూతురి పేరిట డబ్బు పొదుపు చేసేందుకు ఉపయోగపడేది సుకన్య సమృద్ధి యోజన పథకం. తపాలా కార్యాలయం, బ్యాంకుల్లో ఈ పథకం ఖాతా తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టే పెట్టుబడికి పన్ను మినహాయింపు ఉంది.



కల్లాపి: సిరిసిల్లలో వాకిట్లో కల్లాపి చల్లుతున్న వృద్ధురాలు

ప్యాకెట్ ఓకే: పెద్దపల్లిలో పాలప్యాకెట్ల వద్ద సందడి..

పొలంబాట: పెద్దపల్లిలో కాడెద్దుతో పొలానికి వెళ్తున్న రైతు

కూరగాయలో....: పెద్దపల్లిలో కూరగాయలతో వృద్ధుడు

మార్కెట్ సందడి: పెద్దపల్లి హోల్‌సేల్ మార్కెట్లో చిరు వ్యాపారుల రద్దీ

హెల్దీవాక్: మార్నింగ్ వాక్‌లో సిరి



పేపర్.. పేపర్: పెద్దపల్లిలో పేపర్ వేసేందుకు వెళ్తున్న బాలుడు





వన్, టూ : పెద్దపల్లిలో వ్యాయామం చేస్తున్న వాకర్స్

క్లీనింగ్: పెద్దపల్లిలో మున్సిపల్ కార్మికుల ముచ్చట్లు



పిన్నీసులో..: సిరిసిల్లలో ప్లాస్టిక్ సామగ్రి విక్రయించేందుకు వస్తున్న మహిళ



గరంగరం: పెద్దపల్లి చాయ్‌వాలా దుకాణం వద్ద ఛాయ్‌కోసం...



చలిమంట: సిరిసిల్లలో చలిమంట కాగుతున్న ప్రజలు

...రిందోయ్..



వార్తలేంటి..?: పెద్దపల్లిలో సాక్షి పేపర్ చదువుతూ...



...ల్ల వనితలు..

నిన్న అనేది గడిచిపోయింది..

నేటికి సమయం ఆసన్నమైంది..

ఎముకలు కొరికే చలి భయపెడుతున్నా..

మంచు దుప్పట్లో పల్లె వెచ్చగా నిద్రిస్తోంది..

చీకటిని చీల్చుకుంటూ భానుడు రాకముందే..

చలిమంటలను చేతుల్లో బంధించి..

వణుకును ఒక్క ఛాయ్‌తో తరిమేసి..

జనం పనిబాట పడుతున్నారు..

కర్షకులు పట్టణం వైపు వస్తున్నారు..

ఈ రోజుకు శుభోదయం పలుకుతున్నారు..

ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 7 గంటలు అయితే కానీ పక్కలోనుంచి లేవాలనిపించని పరిస్థితి. ఇలాంటి చలిలో కొందరు నిశిరాత్రి యోధులు వేకువజామున్నే నిద్రలేచి వారివారి విధుల్లో బిజీబిజీగా మారారు. పట్టణాల్లో పాలు, పేపర్ వేసేవాళ్లు, హోటళ్ల యజమానులు, పారిశుధ్య కార్మికులు ఎముకలు కొరికే చలిలోనూ వారివారి పనుల్లో నిమగ్నమవుతున్నారు. మంచు దుప్పటిని చీల్చుకుంటూ పల్లె కర్షకులు పట్టణబాట పడుతున్నారు. పాలు, కూరగాయలు తీసుకొచ్చి వేకువజామున్నే పట్టణాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. చలికి తట్టుకోలేక వీధుల్లో చలిమంటలు కాగుతున్నారు. ఇంటి ఆడపడుచులు ముంగిళ్లను సింగారిస్తుంటే.. రైతులు కాడెడ్లతో పొలంబాట పడుతున్నారు. చలి తీవ్రత దృష్ట్యా పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల ప్రాంతాల్లో వేకువజామున 'జనసందడి'ని 'సాక్షి' తన కెమెరాల్లో బంధించింది.

ఫొటోల సేకరణ :
మర్రి సతీశ్‌కుమార్, పెద్దపల్లి ఫొటోగ్రాఫర్
వంకాయల శ్రీకాంత్, సిరిసిల్ల ఫొటోగ్రాఫర్



శరణం అయ్యప్ప: పెద్దపల్లి అయ్యప్ప ఆలయంలో భక్తులు

మిగిలింది రెండు రోజులే..!

6 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

- ఇంకా మొదలుకాని ఏర్పాట్లు
- కొలిక్కిరాని కళాకారుల ఎంపిక
- నిర్వహణపై అనుమనాలు?



త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో కచేరీ(ఫైల్)

వేములవాడ: త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే రాజన్న ఆలయ అధికారులు ఈయేడు మాత్రం అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఈనెల 6 నుంచి 10 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ.. కార్యక్రమాల వివరాలు, కళాకారుల ఎంపిక, ఆహ్వానపత్రికల ముద్రణ ఇంకా కొలిక్కిరాలేదు. మిగిలిన ఒక్క రోజులోనే ఇవన్నీ జరగడం అసాధ్యమని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏటా రాజన్న ఆలయ అధికారుల ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలు.. ప్రస్తుతం రాష్ట్ర సాంస్కృతికశాఖ సైతం నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. రెండు శాఖల అధికారుల సమన్వయలోపం వేడుకలపై ప్రభావం చూపేలా ఉంది. అసలు ఉత్సవాలు నిర్వహిస్తారా?లేదా? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

సాంస్కృతికశాఖ ప్రమేయం

వేములవాడ రాజన్న సన్నిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన 64 త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలను ఆలయ అధికారుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈసారి రాష్ట్ర సాంస్కృతికశాఖ సైతం నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఆలయ అధికారులు, సాంస్కృతికశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో ఎక్కువమంది కళాకారులకు అవకాశాలు లభించకపోవచ్చనే సందేహాలు కలుగుతున్నాయి. ఏటా వందకు పైగా కార్యక్రమాలు, రాష్ట్రంలోని మేటి కళాకారులను ఆహ్వానించి సంగీత, శాస్త్రీయ, నృత్య, నాటక, భక్తి, హరికథ కార్యక్రమాలు నిర్వహించేవారు.

65 ఏళ్లుగా ఉత్సవాలు

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 65 ఏళ్లుగా నాదబ్రహ్మ, లయబ్రహ్మ, సద్గురు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. చవుటు సాంబయ్యశాస్త్రి స్ఫూర్తితో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. 1951లో తిరువయ్యార్‌కు వెళ్లి ఉత్సవాలను తిలకించిన సాంబయ్యశాస్త్రి ఆ మరుసటి సంవత్సరమే వేములవాడ క్షేత్రంలోఆరాధనోత్సవాల నిర్వహణకు శ్రీకారంచుట్టారు. అనంతరం ఆర్థిక సమస్యలు ఎదురైన విరాళాలు సేకరించి కళోత్సవాలు కొనసాగించారు. స్థానికులు, కళాకారుల కోరికతో 1961 నుంచి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు

ఎల్లలు లేని సంగీతం

సంగీతానికి ఎల్లలు లేవు అంటారు. పండిత పామరులను ఓలలాడించే శక్తి సంగీతానికి ఉంది. నాదోపాసన ద్వారా మోక్షప్రాప్తిని పొంది సంగీతానికి జీవితం అర్పించి రాగాలలో, కీర్తనలలో ఐక్యమైపోయిన సంగీత విద్యాంసుడు త్యాగయ్య. నాదరచనకు ఆద్యుడైన నాదబ్రహ్మ, లయబ్రహ్మ అయిన శ్రీత్యాగరాజు జీవన విధానం అతి సామాన్యం...ఆదర్శనీయం. త్యాగయ్య ఇంటిపేరు కాకర్లవారు. కాకర్ల అనే గ్రామం నేటికీ ప్రకాశం జిల్లా కంభం మండలంలో ఉంది. వీరు మూలికనాటిశాఖకు చెందిన తెలుగు వైదిక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు. క్రీస్తుశకం 1600 ప్రాంతంలో కాకర్ల నుంచి తంజావూరు ప్రాంతానికి వలసవెళ్లి తమిళనాడులో స్థిరపడ్డారు.

వేడుకల్లో సుప్రసిద్ధులు

1966లో సుప్రసిద్ధగాయకుడు ఘంటసాల, ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, రామకృష్ణ, పీబీ శ్రీనివాస్, ఆనంద్, శోభరాజ్, వేదవతి ప్రభాకర్, బాలకృష్ణ ప్రసాద్, గీతామాధురి, సునీత తమ గానంతో అలరించారు. కూచిపూడి నృత్యానికి ఆధ్యులు వేదాంతం సత్యనారాయణ, రాధేశ్యాం, ప్రపంచ మాండలిన్ మాంత్రికులు శ్రీనివాస్, గాయని జిక్కి, సినీనటి జమున ఈ ఉత్సవాలకు శోభ తెచ్చారు.

మార్పుతోనే ఆరోగ్యమైన జీవితం



మాట్లాడుతున్న డాక్టర్ అమరేశ్‌రెడ్డి

కరీంనగర్‌హెల్త్: కాలానికనుగుణంగా జీవన విధానం మార్చుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపొచ్చని కరీంనగర్ మ్యాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఎం డోక్రైనాలజిస్ట్ అమరేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం పో లీస్‌హెడ్ క్వార్టర్స్‌లోని జాన్‌విల్సన్ మెమోరియల్ హాల్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన పునరాకృతి సదస్సులో 'జీవన విధానం–ఆహారపు అలవాట్లు' అనే అంశంపై అమరేశ్‌రెడ్డి ఉపన్యసించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా షుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం, క్యాన్సర్ వంటివి మనిషిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. వాతావరణంలో మార్పులను గమనిస్తూ ఆహారపు అలవాట్లు సరిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, సీఐలు శ్రీనివాసరావు, మహేష్‌గౌడ్, విజయ్‌కుమార్, మ్యాక్స్ క్యూర్ అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్ పాల్గొన్నారు.

కొండగట్టులో కార్డన్‌సెర్చ్

- పోలీసుల అదుపులో అనుమానితులు
- 31 బైక్‌లు స్వాధీనం



అనుమానితులను విచారిస్తున్న ఎస్పీ అనంతశర్మ

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా దిగువ కొండగట్టులో బుధవారం కార్డన్‌సెర్చ్ చేపట్టారు. జగిత్యాల డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీసులు తనిఖీల్లో పాల్గొన్నారు. అనుమానాస్పదులు 13 మందిని అదుపులోకి తీసుకోగా, ధ్రువీకరణ పత్రాలు సరిగ్గా లేని 31 బైక్‌లు, 2 ఆటోలు, ఒక జీపు, 2 కార్లు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుట్కాప్యాకెట్లను పట్టుకున్నారు. వాహనాలు, అనుమానాస్పదుల నుంచి ఎస్పీ అనంతశర్మ ఫింగర్ ప్రింట్స్ తీసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరూ సంచరిస్తే వెంటనే 8332821100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకే తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో కొత్తవారు వచ్చి ఉంటే వెంటనే సర్పంచ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. తనిఖీల్లో ఏఆర్ డీఎస్పీ ప్రతాప్, జగిత్యాల సీఐ శ్రీనివాసచౌదరి, మల్యాల ఎస్సై రవి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

- ఎన్నికల హామీలు బుట్టదాఖలు
- పీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేశ్



మాట్లాడుతున్న ప్యాట రమేశ్

కరీంనగర్: టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని పీసీ సీ అధికార ప్రతినిధి ప్యాట రమేశ్ విమర్శిం చారు. కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఎన్నికల హామీలను బుట్టదాఖలు చేసిన టీఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. విద్య, వైద్యరంగాలను విస్మరిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లకు ప్ర జాధనాన్ని దోచి పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆ గ్రహం వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామని గొ ప్పలు చెప్పుకోవడం టీఆర్‌ఎస్‌కే చెల్లిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ హయాంలోనే ఉచిత కరెంట్‌తోపాటు రైతు రుణమాఫీ ఏ కకాలంలో చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దిండిగాల మధు, బాశెట్టి కిషన్, వీరారెడ్డి, ఎలగందుల మునీందర్, తాళ్లపల్లి అంజయ్యగౌడ్, కటుకం కృష్ణ, దాసరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శివదీక్షలు స్వీకరిస్తున్న భక్తులు



పూజలు చేస్తున్న అర్చకులు




మాజీ మంత్రి బసవరాజు సారయ్యకు ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

ఓం నమఃశివాయ

వేములవాడ: వేములవాడ రాజన్న క్షేత్రంలో ఫిబ్రవరి 13న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు 41 రోజుల ముందుగా చేపట్టే శివదీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్వామివారి కళాభవన్‌లో దాదాపు రెండు వందల మంది శివదీక్షాపరులు మాలధారణ చేశారు. స్వాములు శివుడి అనుగ్రహం కోసం నిరంతర సేవలో పాల్గొంటారని అర్చకులు తెలిపారు. గురుస్వాములు వాసాలమర్రి గోపు, భీమన్న, రంగారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 21 రోజులు అర్ధమండల దీక్షలు ఫిబ్రవరి 22 నుంచి చేపడతారని గురుస్వాములు తెలిపారు. దీక్షలు చేపట్టే స్వాములు ఉదయత్పూర్వం స్నానమాచరించి శివుని నిత్య పూజ చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం భిక్ష, సాయంత్రం ప్రదోషపూజ అనంతరం అల్పాహారం తీసుకోవాలని సూచించారు. వేములవాడ రాజన్నను బుధవారం మాజీ మంత్రి బసవరాజు సారయ్య దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి కుటుంబం బద్దిపోచమ్మకు బోనం మొక్కులు చెల్లించుకుంది.

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.

10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి



కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!


ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి





ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS	SKATING
DRIFT	SKIING
FISHING	SLIDING
FLAKES	SLIPPERY
FLURRIES	SNOWBALL
FUN	SNOWBLOWER
HOCKEY	SNOWMAN
ICY	SNOWMOBILE
PLAY	STORM
PLOW	WHITE
SALT	
SAND	
SCRAPER	
SCULPTURE	
SHOVEL	

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీప: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .

సేవా దృక్పథం పెంపొందుతుంది

రాయికల్: ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందుతుందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ మండల రామాజీపేటలో జగిత్యాలకు చెందిన రామ కృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ముగింపు వేడుకలు బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథంతో పాటు క్రమశిక్షణ పెంపొందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సర్పంచ్ వాసరి రవి, ఎంపీటీసీ బెజ్జంకి మోహన్, ఎంఈవో శ్యామ్‌సుందరాచారి, కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్ గంగారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

జగిత్యాలరూరల్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మందకష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలని జగిత్యాల ఎమ్మార్పీఎస్ నాయకులు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం సమర్పించారు. వెంటనే మందకృష్ణ మాదిగను భేషరతుగా విడుదల చేయాలని అఖిల పక్ష కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు మ్యాకల లక్ష్మణ్, పడిగెల చంద్రయ్య, దుమాల గంగారాం, ధర రమేశ్‌బాబు, రాజ్‌కుమార్, సతీశ్, సాయి, శంకర్, రాజేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

జగిత్యాలరూరల్: మండలంలోని మోరపల్లి గ్రామంలో బుధ వారం సీఎం కేసీఆర్ నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జగిత్యాల రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్య క్షుడు రౌతు గంగాధర్, నాయకులు కట్ట రాజేందర్, కమలాకర్ రావు, వేణుగోపాల్, లక్ష్మణ్, లింగారెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

సంజయ్ పరామర్శ

జగిత్యాల: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన గుడిసె గంగవ్వ మృతిచెందగా, ఎర్ర వీరేశం తల్లి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్‌సంజయ్‌కుమార్ పరామర్శించారు. నాయకులు విజయ్, పృథ్వీధర్ రావు, శ్రీనివాస్, అంజయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు. అలాగే బీట్‌బజార్‌కు చెందిన గొల్లపల్లి శేఖర్‌కు శస్త్ర చికిత్స జరుగగా సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

రాయికల్: మండలంలోని రామాజీపేటకు చెందిన ఇద్దం నర్సారెడ్డి, నల్ల గంగరాజం, వేల్పుల స్వామిలు ఇటీవల మృతిచెందగా వారిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

1500 క్వింటాళ్ల ఎరువుల అమ్మకం

జగిత్యాలఅగ్రికల్చర్: అధార్ అనుసంధానంతో జగిత్యాల వ్యవసాయ డివిజన్‌లో మూడు రోజుల్లోనే 1500 క్వింటాళ్ల రసాయన ఎరువుల అమ్మకం జరిగినట్లు జగిత్యాల ఏడీఏ రాజేశ్వర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎరువుల దుకాణాలతో పాటు మేడిపల్లి మండలంలోని కట్లకుంట, మేడిపల్లి సింగిల్ విండో కేంద్రాల్లో ఈ–పాస్ యంత్రాల ద్వారా ఎరువుల అమ్మకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల దుకాణం దారు తప్పనిసరిగ్గా ఈ–పాస్ యంత్రాలను ఉపయోగించాలని, లేకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ డీలర్ తన దుకాణం ఎదుట ఎరువుల ధరలను పెట్టాలని సూచించారు. స్టాక్ నిల్వను అయా మండలాల వ్యవసాయాధికారులకు తెలియజేయాలని కోరారు. రైతులను మోసగి స్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బాగా చదివి వృద్ధిలోకి రావాలి

సారంగాపూర్: బాగా చదివి విద్యార్థులు వృద్ధిలోకి రావాలని కలెక్టర్ శరత్ అన్నారు. సారంగాపూర్‌లో కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో ఆరోగ్య పరిశుభ్రతా కిట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యాలయంకు మంచి పేరుందని, దీనిని ఇలాగే కొనసాగించాలన్నారు. విద్యార్థులు తంగేడు పూలతో తయారుచేసిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ స్వీకరించి, మిగిలిన అతిథులకు విద్యార్థులచే అందించి, తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఆరోగ్య పరిశుభ్రతా కిట్‌లో 15 వస్తువులు సబ్బులు, నూనెలు, ఇతర కాస్మటిక్స్ ఉంటాయని, వీటిని మూడు నెలలకోసారి అందిస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ రాజేశం, ఎంపీపీ కోల్ముల శారద, జెడ్పీటీసీ భూక్య సరళ, తహసీల్దార్ వసంత, ఎంపీడీవో పుల్లయ్య , కేజీబీవీ ప్రిన్సిపాల్ శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలికలకు కిట్‌లను పంపిణీ చేస్తున్న కలెక్టర్

నిత్య జనగణమనలో పాల్గొన్న హెల్ప్‌హ్యాండ్

మేడిపెల్లి: మండలంలోని కట్లకుంటలో జరుగుతున్న నిత్య జనగణమనలో భాగంగా బుధవారం జగిత్యాలకు చెందిన హెల్ప్ హ్యాండ్ యూత్ సభ్యుడు శ్రవణ్‌తో పాటు యూత్ సభ్యులు పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ హ్యాండు యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికులే అభివృద్ధికి కీలకం

జగిత్యాల: పట్టణాభివృద్ధికి కార్మికులే కీలకమని, కార్మికులు శ్రద్ధతో పనులు నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజ యలక్ష్మి అన్నారు. ఒప్పంద, పర్మినెంట్ కార్మికులకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చీరలు, డ్రెస్‌లు పంపిణీ చేశారు. ఎట్టణం క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉందంటే దానికి కార్మికులే కారణమని పేర్కొన్నారు. సర్వేక్షణ్‌లో చోటు సంపాదించాలంటే పారిశుధ్యమే ముఖ్యమని, కార్మికులకు కీలకపాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కమిషణర్ పాల్గొన్నారు.



దుస్తులు అందజేస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

జగిత్యాల: విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించే దిశగా ప్రయత్నించాలని పిల్లల వైద్య నిపుణుడు, సామాజిక సేవ కుడు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ కిషన్, గౌస్ షేక్, శకుంతల, జ్యోతిర్మయి, రాణి, నీరజ, స్వప్న, సుల్తానా పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహ్మద్ అక్రమాలిక్, ప్రణిత్, రమేష్, షాహిద్ పాల్గొన్నారు. టీమాస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ విజయ్, తిరుపతి నాయక్, రాజు, గాజుల శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామంలో టీటీ ఎఫ్, అయోధ్య, రాయికల్‌లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల్లో బుధ వారం నిర్వహించారు. అయోధ్యలో టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు దాసరి రామస్వామి, ఉపాధ్యాయ సంఘ నాయకులు పోన్నంరమేష్,చెరుకుమహేశ్వర శర్మ, కరస్పాండెంట్ గంగాధర్ పాల్గొన్నారు.



రాయికల్: టీచర్లను సన్మానిస్తున్న విద్యార్థులు

'రోడ్డు విస్తరణ చేపట్టాలి'

జగిత్యాలటౌన్: రోడ్ల విస్తరణ చేపట్టి ప్రమాదాలు నివారించాలని జిల్లా బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చెర్‌పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ సంపత్‌కుమార్‌కు రోడ్ల విస్తరణ చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎసీఎస్ రాజు, మ్యాన మహేష్, సిపెల్లి రవీందర్, మధన్‌మోహన్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మమత
అంశం : అంగన్‌వాడీ కేంద్రాలు
ఐసీడీఎస్‌సూపర్‌వైజర్,రాయికల్



రాయికల్: ప్రశ్న: మండలంలో ఎన్ని అంగన్ వాడీ కేంద్రాలున్నాయి?

జవాబు: మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో 80 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి

ప్రశ్న: ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారు?సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జవాబు: రాయికల్–6, దావన్‌పెల్లిలో అంగన్‌వాడీ కార్యకర్తలు లేరు. మిగతా అంతట సిబ్బంది ఉన్నారు. 8 కేంద్రాల్లో హెల్పర్ల కొరత ఉంది.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ఎలా ఉంది?

జవాబు: అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు బాగుంది. టీచర్లు గతంలో కంటే చాలా బాగా పనిచేస్తున్నారు.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: తరుచూ కేంద్రాలను తనిఖీ చేస్తున్నాం. నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎలాంటి ప్రగతి సాధించారు?

జవాబు: మాతాశిశు మరణాలను నివారించడమే ప్రధాన లక్ష్యం. ఈ దిశగా అవగాహన కల్పిస్తున్నాం. టీచర్లు చిన్నారుల బరువుపై దృష్టి సారిస్తున్నారు. వారి పెరుగుదల, మానసిక వికాసం, సమాజంలో వారి పరివర్తన, చిన్నారులను ఎలా పెంచాలి, ఎలా తీర్చిదిద్దాలి అనే విషయాలను తల్లిదండ్రులకు నాతో పాటు, అంగన్‌వాడీ టీచర్లు వివరిస్తున్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

10th Class Special
బయాలజీ (తె.మీ.)

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?

1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?

1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన–కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్–2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్–2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్–2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్–2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్ధాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్–2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్–2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్–2012)*
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్–2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

రైతుల బాధ తీర్చని ప్రభుత్వం

ప్రచార ఆర్భాటాలు తప్ప.. అన్నదాతకు ఒరిగిందేమి లేదు

- సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి



రాఘపట్నంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

గొల్లపల్లి(ధర్మపురి): అన్ని విధాలుగా నష్టపోయి అన్న మోరామచంద్రా అంటూ ఎదురుచూస్తున్న రాష్ట్ర రైతులను ఆదుకోవాల్సింది పోయి సీఎం కేసీఆర్ అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రాఘపట్నంలో జరిగిన ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు.వరికి దోమపోటు, పత్తికి గులాబీరంగు పురుగుతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్రానికి నివేదిక పంపే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్య చేపట్టకపోవడం దురదృష్టకర మన్నారు. రైతులకు ఇచ్చే రూ. 4వేలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇస్తే ఈ రబీలో ఉపయోగపడు తుందన్నారు. పత్తి, వరికి పక్కరాష్ట్రాల్లో బోనస్ ఇస్తుంటే టీఆర్‌ఎస్ ప్రభుత్వం కాదని చెప్పడం సరికాదన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భజలాలు అడుగంటుతుంటూ 24 గంటల కరెంటు ఇచ్చి రైతులకు ఏ విధమైన మేలు చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నా రు. రైతుల నుంచి ఏర్పడుతున్న వ్యతిరేఖతను కప్పిపుచ్చుకోవడానకి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్భాటాలకు పో తుందన్నారు. 24 గంటల కరెంటుతో రాష్ట్రానికి రూ. 1500 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. 24 గం టల కరెంటుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ధరల స్థిరీకరణ కోసం రూపాయి కూడా వెచ్చించ లేద న్నారు. రివర్స్ పంపింగ్‌తో రైతులకు ఏం లాభమో చె ప్పాలని ప్రశ్నించారు. సమావేశంలో జెడ్పీ మాజీ చై ర్మ న్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షు డు తాండ్ర సురేందర్, సర్పంచ్ మురళీధర్ రావు, ముస్కు నిషాంత్‌రెడ్డి, చెవులమద్ది శ్రీనివాస్, రాజిరెడ్డి ఉన్నారు.

గల్ఫ్ ఏజెంట్‌పై చర్య తీసుకోవాలి

- ఎస్పీ అనంతశర్మకు బాధితుల వినతి



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

జగిత్యాలక్రైం: ఉపాధినిమిత్తం గల్ఫ్ పంపించి వేతనాలు ఇవ్వ లేదని, ఏజెంట్ చేతిలో మోస పోయామని సుమారు 100 మంది బాధితులు బుధవారం ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా గల్ఫ్ ఏజెంటు మధుపై చర్య తీసుకోవాలని అనంతశర్మకు ఫిర్యాదు చేశారు. సౌదీంతో ఇంతాజల్ ఆల్ రిహాద్ కంపెనీలో పని చేయించుకుని వేతనాలు ఇవ్వకుండా పోలీసులతో కొట్టించారన్నారు. బలవంతంగా పనులు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రాతపూర్వకంగా ఫర్యాదు చేస్తే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఎస్పీ అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన

- డీఈవో వెంకటేశ్వర్లు



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న డీఈవో

జగిత్యాలరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన ఉంటుందని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జగిత్యాల మండలం సంఘంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. సంఘంపల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, దానికనుగు ణంగా ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. ఉత్తీర్ణతశాతం పెంచేందుకు సెలవులు పెట్టకుండా పని చేస్తున్న ఉపాధ్యాయుడు బాలగంగాధర్‌ను సన్మానించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. సర్పంచ్ గొంటి వనిత, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, విద్యా కమిటీ చైర్మన్ మల్లేశం ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు 25 మంది ఎంపిక

మెట్‌పల్లి(కోరుట్ల): హైదరాబాద్‌లో ఈ నెల 8, 9న జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి 25మంది క్రీడాకారులు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి బుధవారం తెలిపారు. వీరు 7న ఉదయం జగిత్యాలలోని మినీ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.

మట్టిపెళ్లలు పడి ఇద్దరికి గాయాలు

సారంగాపూర్(జగిత్యాల): మండలంలోని రంగపేట గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలపై మట్టిపెళ్లలు పడి తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన దాసండ్ల దాసు, సలేంద్ర కొమురయ్య క్రేన్ ద్వారా గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్నారు. ఈ క్రమంలో పై నుంచి మట్టిపెళ్లలు వీరిద్దరిపై పడ్డాయి. దీంతో వీరిద్దరి తీవ్రగాయాలయ్యాయి. జగిత్యాల తరలించగా.. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ తీసుకెళ్లారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల: తెలంగాణ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టర్ శరత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీయూ అధ్యక్షుడు నునావత్ రాజు, జమునరాణి, మాణిక్యం, నర్సయ్య, గణేశ్, ఆనంద్‌కుమార్, అశోక్‌కుమార్, రాజేందర్, ఖలీల్‌పాషా, విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

16 మంది మందుబాబులకు జరిమానా

జగిత్యాలక్రైం: జగిత్యాలలో డిసెంబర్ 31న మద్యంతాగి వాహనాలు నడిపిన 16 మందిపై ట్రాఫిక్ ఎస్సై అంజయ్య కేసు నమోదు చేశారు. బుధవారం 14మందిని కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి మధు ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధించారు.

కథలాపూర్‌లో ముగ్గురిపై కేసు..

కథలాపూర్: కథలాపూర్‌లో బుధవారం రాత్రి ఎస్సై జాన్‌రెడ్డి డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పోతారంకు చెందిన వెంకటాద్రి, తక్కళ్లపెల్లికి చెందిన నరేశ్‌కుమార్, జగిత్యాలకు చెందిన మల్లేశ్ పట్టుపడ్డారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అసాంఘిక నేరాలకు పాల్పడొద్దు..

- బాధ్యులపై చర్యలు తప్పవు
- లింగంపేట రైల్వేస్టేషన్ నుంచి చల్‌గల్ వరకు గస్తీ
- ఎస్పీ అనంతశర్మ



హస్నాబాద్ అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

జగిత్యాలక్రైం: జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అనంతశర్మ హెచ్చరించారు. ఆరురోజుల క్రితం ఓ యువతిపై అత్యాచారం జరుగగా ఆ ప్రాంతాన్ని బుధవారం ఎస్పీ అనంతశర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్యాచార ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు బృందాలు ఏర్పాటు చేస్తామన్నారు. యువతీ, యువకులు ఆ ప్రాంతాల వైపు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అటవీప్రాంతాలతో పాటు మారుమూల ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. లింగంపేట రైల్వేస్టేషన్, ధరూర్, చల్‌గల్ బైపాస్‌రోడ్లపై గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు. ఏఆర్ డీఎస్పీ ప్రతాప్, సీఐ ప్రకాశ్, ట్రాఫిక్ ఎస్సై అంజయ్య, ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

జగిత్యాల: విద్యపై శ్రద్ధ చూపి సొంత ఖర్చులతో విద్యాలయాన్ని ఏర్పాటు చేసిన సావిత్రిబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గణేశ్ హాస్పిటల్‌లో జరిగిన సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఈవో నారాయణ, ఉపాధ్యాయ నాయకులు ఉన్నారు.

స్త్రీ విద్యకు పునాది

జగిత్యాలటౌన్: స్త్రీ విద్యకు పునాది సావిత్రిబాయిపూలే అని టీబీసీ ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ అన్నారు. నేతాజీ కళాశాల అవరణ సావిత్రిబాయి పూలేకు నివాళి అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన భాగ్యలక్ష్మీ, ప్రియాంక, సుల్తానాకు సన్మానం చేశారు. నాయకులు సింగం భాస్కర్, బండారి విజయ్, కస్తూరి శ్రీమంజరి, డాక్టర్ ఆకుల నాగరాజు ఉన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో....

కొత్త బస్టాండ్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని నిర్వహించారు. నాయకులు కాయితి శంకర్, దళిత సంఘ నాయకులు ప్రకాశ్, పీఎఫ్ నాయకులు షఫీ పాల్గొన్నారు.

జీఎస్టీపై శిక్షణా తరగతులు

- యువతకు ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చొరవ
- బీఎస్ఎన్ఎల్ డెప్యూటీ జనరల్ మేనేజర్ సుకన్యశ్యాం



మాట్లాడుతున్న సుకన్యశ్యాం

జగిత్యాలటౌన్: తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక అంశాలపై శిక్షణ ఇస్తుందని బీఎస్ఎన్ఎల్ డెప్యూటీ జనరల్ మేనేజర్ సుకన్యశ్యాం అన్నారు. బీఎస్ఎన్ఎల్ అనుబంధ శిక్షణాసంస్థ అయిన నేషనల్ అకాడమీ ఆఫ్ టెలికాం ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ వారి ఆధ్వర్యంలో జగిత్యాలలోని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు జీఎస్టీ అకౌంటెంట్ ప్యాకేజీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ యువతకు టాలీ, జీఎస్టీపై శిక్షణ ఇప్పించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ట్యాలీ శిక్షణ తీసుకోవడంతో జీవితంలో త్వరగా స్థిరపడతారని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ట్యాలీ స్పెషల్ ట్రైనర్ వెంకటరెడ్డి, టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, టాస్క్ ప్రతినిధి రాజు పాల్గొన్నారు.

9న ఖైదీ మృతిపై విచారణ

జగిత్యాలజోన్: జగిత్యాల స్పెషల్ సబ్‌జైలులో అండర్ ట్రయల్ ఖైదీగా ఉన్న బావురు అలియాస్ అడ్డిల్ల జీవన్‌సింగ్ (44) మృతిపై ఈనెల 9న సాయంత్రం 3 గంటలకు జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో విచారణ జరుగనుంది. విచారణ అధికారిగా ఆర్డీవోను నియమిస్తూ.. కలెక్టర్ శరత్ ఆదేశాలు జారీ చేశారు. జీవన్‌సింగ్‌పై జగిత్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉండటంతో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుచగా కోర్టు రిమాండ్ విధించింది. గతేడాది ఫిబ్రవరి3న జీవన్‌సింగ్ గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. దీనిపై ఈనెల 9న విచారణ జరుగనుంది.

సోమేశ్వరకొండపై ప్రారంభమైన దీక్షలు

మల్లాపూర్(కోరుట్ల): మల్లాపూర్ సోమేశ్వర కొండపైన బుధవారం సోమేశ్వర(శివ) దీక్షలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకుడు బల్యాపెల్లి ప్రభాకర్ శర్మ భక్తులకు మాలధారణ చేశారు. దీక్ష చేపట్టిన స్వాములు 41రోజులు నియమనిష్ఠలతో సో మేశ్వరుడిని పూజిస్తారు. మహాశివరాత్రి రోజున మాల విరమణ చేస్తారు. దీక్షదారులు క్యాతం సురేష్, బండారి శివ, గోపిడి రమేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నాగరాజు, రమేశ్ ఉన్నారు.

నేత్రోత్సవం.. లక్ష పూలోత్సవం



వెంకన్నస్వామికి పుష్పాభిషేకం



హాజరైన భక్తులు..

కోరుట్లటౌన్: ధనుర్మాస వేడుకల్లో భాగంగా పట్టణంలోని పురాతన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్వామివారికి పూలంగి సేవ నేత్రోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష పూలతో స్వామివారికి అర్చకులు బీర్నంది నరసింహాచారి అర్చన చేశారు. మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి పూలాభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ ఎలుగూరి కిరణ్, ధర్మకర్తలు ఆడెపు వెంకటేశ్వర్లు, రమేశ్, శ్రీపతి, సుకన్య అశోక్, కార్యనిర్వహణ సహాయ కార్యదర్శి పి.నర్సయ్య , మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారికి పూజ చేస్తున్న కలెక్టర్ శరత్, సబ్‌కలెక్టర్

అయ్యప్ప పడిపూజ..

కోరుట్ల: పట్టణంలోని మేడిపల్లి తహసీల్దార్ ఎన్. వెంకటేశం నివాసంలో అయ్యప్పస్వామి పడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామికి పూజలు చేశారు. పంచామృతాభిషేకం నిర్వహించారు. కలెక్టర్ శరత్, సబ్‌కలెక్టర్ ముషారఫ్‌అలీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోరుట్ల, కథలాపూర్ తహసీల్దార్లు నడిమెట్ల సత్యనారాయణ, దూలం మధు, గురుస్వామి దగ్గుల నర్సయ్య, అర్చకులు పాలెపు రాముశర్మ, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామికి అభిషేకం

నిర్వాసితుల త్యాగం వెల కట్టలేం

- రోల్లవాగు ముంపు బాధితులతో కలెక్టర్
- ఎకరాకు రూ.7.50 లక్షల చెల్లింపు
- సంతోషం వ్యక్తంచేసిన రైతులు

సారంగాపూర్(జగిత్యాల): 'పుడమి తల్లిపై బేరమాడడం మంచిది కాదు.. మీరు ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇచ్చే భూమి ఎంతో విలువైంది. మీ త్యాగాలు వెలకట్టలేం' అని కలెక్టర్ శరత్ అన్నారు. బీర్‌పూర్ రోల్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణలో భూములు కోల్పోతున్న మండలంలోని పోతారం, గణేష్‌పల్లి గ్రామాల రైతులతో సారంగాపూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం సమావేశయ్యారు. భూమి ధర నిర్ణయించడంపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోల్లవాగు ఆధునికీకరణతో పంటపొలాలకు నీరందడంతో బీర్‌పూర్, ధర్మపురి మండలాల్లో 20వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఆధునికీకరణలో పోతారం, గణేష్‌పల్లి కోల్పోతున్న రైతులకు నష్టం జరుగుతుందని, ఇదే సమయంలో ప్రాజెక్టు కిందివారికి లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. జీవో నంబర్. 120 ఆధారంగా భూములు కోల్పోతున్న రైతులతో చర్చించి, వారి అంగీకారాన్ని తీసుకున్న తరువాతే ధర నిర్ణయించాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారని తెలిపారు. ఈ విషయంలో జగిత్యాల ఆర్డీవో నరేందర్ పలుమార్లు నిర్వాసితులతో పరిహారం విషయమై పలుమార్లు సమావేశం నిర్వహించారని ఎకరాకు రూ.1.50లక్షల నుంచి రూ.4.50 లక్షల దాకా వచ్చారని తెలిపారు. ఆ తరువాత జరిగిన చర్చల్లో దీనిని రూ.7 లక్షలుగా నిర్ణయించినట్లు చెప్పారు. అయినా రైతులు సంతృప్తి చెందడం లేదని, ఈ విషయంలో నిర్ణయం చెప్పాలని ముంపు బాధితరైతులను కలెక్టర్ విజ్ఞప్తిచేశారు. చివరకు రూ.8లక్షలు ఇవ్వాలని కోరారు. దీంతో కలెక్టర్ రూ.7.50లక్షలకు ఎకరం చొప్పున భూసేకరణ జరుపుతామని కలెక్టర్ పేర్కొనగా, దీనికి రైతులు సంతోషంతో అంగీకారం తెలిపారు. సమావేశంలో జేసీ రాజేశం, ఆర్డీవో నరేందర్, ఎంపీపీ కొల్ముల శారద, జెడ్పీటీసీ భూక్య సరళ, తహసీల్దార్ వసంత, ఎంపీడీవో పుల్లయ్య, సర్పంచ్ భైరి మల్లేశం, విండో చైర్మన్ సాగి సత్యంరావు పాల్గొన్నారు.



బీర్‌పూర్: చెక్‌డ్యాం నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

ముంపు భూములకు పరిహారం అందిస్తాం

బీర్‌పూర్(జగిత్యాల): మండలంలోని తుంగూర్ గ్రామశివారు ఎస్టీ నాయకపుగూడెం సమీపంలో నిర్మించే చెక్‌డ్యాం ప్రదేశాన్ని కలెక్టర్ శరత్ పరిశీలించారు. ముంపునకు గురవుతున్న రైతులతో మాట్లాడారు. చెక్‌డ్యాం నిర్మాణంలో ముంపునకు గురయ్యే భూములకు నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. చెక్‌డ్యాం నిర్మించకుండా కూడా ఎర్రచెరువును నింపవచ్చని నర్సింహులపల్లికి చెందిన రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. దీంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించాలని ఇరిగేషన్ ఈఈ నారాయణరెడ్డిని సూచించారు. అనంతరం రోళ్లవాగు ఆధునికీకరణ పనులను పరిశీలించారు.

సారూ.. మాకు పట్టాలిప్పించండి

ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని తుంగూర్ శివారు కందెనకుంట నాయకపుగూడెం గిరిజనులు కలెక్టర్‌తో మొరపెట్టుకున్నారు. గిరిజన భూములకు సంబంధించిన వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు జనవరి 26వరకు పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ రాజేశం, ఆర్డీవో నరేందర్, ఎంపీపీ కొల్ముల శారద, తహసీల్దార్ రాజేందర్ ఉన్నారు.

ఒక్క మొక్క ఎండిపోకూడదు

హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ శరత్ అన్నారు. మండలకేంద్ర శివారులోని గుట్ట కింది భాగంలో హరితహారంలో నాటిన మొక్కలకు నీరుపోసే కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు ఎండిపోకుండా ప్రతీ బుధవారం ఉపాధికూలీలతో నీరు పోయించి కాపాడాలని సూచించారు. పశువులు తిరిగే స్థలాల్లో ఈత, కర్జూర వంటి మొక్కలను నాటించాలన్నారు.

డప్పుకొట్టే మాదిగలకు పింఛన్ ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట నాయకులు

జగిత్యాలటౌన్: డప్పు కొట్టే మాదిగలకు పింఛన్ ఇవ్వాలని టీఎస్ ఎమ్మార్పీస్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు డప్పుచప్పుళ్లతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో వివిధ కులస్తులను అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందో.. అదే విధంగా డప్పు కొట్టే మాదిగలకు పెన్షన్ అందజేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, కార్యదర్శి వనతడుపుల అంజయ్య, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేష్, నాయకులు రవి, దోనిపాల శంకర్ పాల్గొన్నారు.

కాసర్ల శ్యామ్‌కు అలిశెట్టి స్మారక పురస్కారం



కాసర్ల శ్యామ్

జగిత్యాల: వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ సినీగేయరచయిత కాసర్ల శ్యామ్‌కు అలిశెట్టి ప్రభాకర్ స్మారక పురస్కారం అందజేస్తున్నట్లు కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండేటి రాజు, ప్రోగ్రాం కమిటీ అధ్యక్షుడు రేగొండ నరేశ్ తెలిపారు. జనవరి 12న అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో సాయంత్రం 6గంటలకు కార్యక్రమం జరుగనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీహాస్య నటుడు రఘు, మిమిక్రీ కళాకారుడు శ్రీనివాస్, సినీదర్శకుడు ప్రవీణ్‌చంద్ర, నిర్మాత రమేశ్‌రాజా, ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు.

హలో సాక్షి..
ధర్మపురి : 99891 91966
పెగడపల్లి : 97053 46641
గొల్లపల్లి : 97053 46643
బుగ్గారం : 94901 89622

సాక్షి జగిత్యాల
మన ధర్మపురి
గురువారం | జనవరి | 4 | 2018



నీటి వృథా అరికట్టాలి



బుగ్గారం: మండలంలోని శెకల్ల గ్రామంలోని 3 వార్డులో తాగునీటి పైపులైన్ రెండు చోట్ల లీకవడంతో నీరంతా వృథా గాపోతోంది. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. అధికారులు స్పందించి తక్షణమే లీకేజీని మరమ్మతు చేయాలి.



కళ్యాణం రాంబాబు, శెకల్ల గ్రామం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

న్యూస్ బాక్స్

ప్రతీమొక్కను బతికించాలి

పెగడపల్లి: హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను బతికించాలని ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పేర్కొన్నారు. ఎల్లాపూర్ గ్రామంలో మొక్కలను పరిశీలించారు. బుధవారం వాటర్‌డేలో భాగంగా గ్రామంలో పర్యటించి మొక్కలకు నీళ్ల పట్టించారు. ఆయన మాట్లాడుతూ చెట్లతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కాపాడుటలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రధానంగా హరితహారం రక్షణ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈవోపీఆర్డీ జయశీల, ఎంపీటీసీ రాజేశం, మాజీ సర్పంచి రంగు శ్రీనివాస్, ఏపీఎం సమత, కార్యదర్శి గంగాధర్, ఎఫ్‌ఏ మల్లేశం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకుంఠధామాల నిర్మాణ పనుల పరిశీలన

పెగడపల్లి : మండలంలోని కీమలాటపల్లి, దీకొండ, నామాపూర్ గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠధామాల నిర్మాణ పనులను బుధవారం ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 20 గ్రామాల్లో వైకుంఠధామాలు మంజూరయ్యాయన్నారు. వీటి నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు కేటాయించినట్లు చెప్పారు. పది గ్రామాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఆయాగ్రామాల సర్పంచులు జలుపతి, స్వప్న, లక్ష్మీ. ఈసీ రమాపతి, టీఏ రాజేశం ఆయన వెంట ఉన్నారు.

మహిళా సంఘాల సమావేశం

పెగడపల్లి: స్థానిక సెర్పు కార్యాలయంలో గ్రామ సమాఖ్య సంఘాల సమన్వయకర్తల సమావేశం ఏపీఎం సమత అధ్యక్షతన సమీక్ష సమావేశం బుధవారం జరిగింది. గ్రామాల వారిగా సంఘాల పని తీరు, వాటి అభివృద్ధి, రుణాల చెల్లింపులు, పొదుపు, పుస్తక నిర్వహణ తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకుంటే సంఘాలతోపాటు వ్యక్తిగతంగా మరితం ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. సమావేశంలో గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్షులు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

బుగ్గారం: వెల్గొండ పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామం గుండ్లపల్లెలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే వారంతా ఏర్పా టు చేసుకున్న గ్రామం గుండ్లపల్లె. ఈ పల్లె అభివృద్ధి తీరుపై కథనం.



గుండ్లపల్లె (వెల్గొండ అనుబంధ గ్రామం)



తాగునీటిని సరఫరా చేసే బావిలో పేరుకుపోయిన నాచు

అను'బంధం' ఎక్కడ..!

- హామ్లెట్ గ్రామంలో అభివృద్ధి శూన్యం
- కనీస సౌకర్యాలు కరువు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- ఉపాధిలేక బొంబాయి, ఇతర ప్రాంతాలకు వలసలు
- ఇదీ మత్స్యకారుల ఆవాసం గుండ్లపల్లె గ్రామ అభివృద్ధి తీరు

చేపల వేటే ప్రధాన వృత్తి..

మండలంలోని జలవనరుల్లో చేపల వేట ప్రధాన ఉపాధి గల కొంతమంది వెల్గొండ శివారులోని బోలి చెరువు సమీపంలో గూడెంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. 69 కుటుంబాలు చేపల వేట వృత్తిపైనే ఆధారపడి జీవనం కొనసాగించగా ప్రస్తుతం వీరిలో చాలామంది ఇతర పనులవైపు దృష్టిసారించారు. కొంతమంది స్థానికంగా వ్యవసాయ పనులు చేస్తుండగా మరికొంత మంది బొంబాయి, దుబాయి వంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. మండలంలోని వివిధ చెరువుల్లో చేపల పెంపకం మత్స్య సహకార సొసైటీల పరిధిలో నిర్వహిస్తుంటారు. ఈ సొసైటీలన్ని ఆయా చెరువులను చేపల పెంపకంకోసం ఇతర కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందుతున్నాయి. దీంతో వీరు ప్రత్యక్షంగా చేపల వేటకు దూరమయ్యారు. సొసైటీలతో వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో వలసలు పెరిగాయి. గ్రామం మొత్తం జనాభా 263 ఉండగా సుమారు 52 మంది వరకు ఇతరప్రాంతాలకు ఉపాధికోసం వెళ్లారు.

గ్రామ వివరాలు

మొత్తం జనాభా	:	263
పురుషులు	:	149,
స్త్రీలు	:	114
కుటుంబాల సంఖ్య	:	69
మొత్తం ఇళ్ల సంఖ్య	:	54
మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి సంఖ్య :		04
మరుగుదొడ్లు లేని ఇళ్లు :		50
ఆసరా పింఛన్లు	:	15
బీడీ పింఛన్లు	:	11
డ్రైనేజీ	:	1
సీసీ రోడ్డు	:	సగం పూర్తి
వలస వెళ్లిన వారి సంఖ్య:		52
చేతి పంపులు	:	3 (ఒకటే పని చేస్తోంది)
మినీ అంగన్‌వాడీ సెంటర్ :		1
0-06 వయసు పిల్లల సంఖ్య	:	24
06-14 వయసు గల వారి సంఖ్య	:	20

గ్రామంలోని మౌలిక వసతులు అంతంతే పట్టించుకోని ప్రజాప్రతినిధులు

54 ఇళ్లు ఉండగా గ్రామంలో రహదారి సగం వరకు సీసీతో నిర్మించి వదిలేశారు. డ్రైనేజీ కూడా ఒకేవైపు నిర్మించడంతో మురికినీరు రోడ్డుపై పారుతోంది. తాగునీటిని అందించే ఊరి చివరలోని బావి నాచుతో నిండింది. ఓవర్‌హెడ్ ట్యాంకుకు పైపులైన్ అనుసంధానించి నల్లాల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే నీటిని శుభ్రపరిచే విధానం లేకపోవడంతో గ్రామస్తులు ఇదే నీటిని వాడుకుంటున్నారు. వర్షాకాలంలో అంటు రోగాల బారిన పడుతున్నారు. పైపులైన్ లీకేజీ అయిన ప్రాంతంలో కొంతమంది బహిరంగ మల విసర్జన చేస్తుండడంతో కలుషిత నీరు తిరిగి పైపుల్లో చేరి సరఫరా అవుతుంది.

అమలు కాని స్వచ్ఛభారత్

గ్రామంలోని 54 ఇళ్లలో కేవలం నాలుగింటికి మాత్రమే మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. మిగతావారంతా ఆరుబయటకు వెళ్తున్నారు. స్వచ్ఛ భారత్ పథకం ఈ గ్రామంలో ఏ మాత్రం అమలుకావడం లేదు. మంజూరుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మరుగుదొడ్లు మంజూరు చేయాలి



గ్రామంలోని అధిక శాతం ఇళ్లకు మరుగుదొడ్లు లేవు. దీంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరగా మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలి.

– శాఖాపురపు ఎల్లవ్వ


డ్రైనేజీ, సీసీ రోడ్డు పూర్తి చేయాలి



గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి. డ్రైనేజీ లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడే నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయి. చేతి పంపులు బాగు చేయాలి.

– జెల్ల శంకరవ్వ

ఉపాధికోసం వలస వెళ్తున్నాం



స్థానికంగా ఉపాధి లేకపోవడంతో ప్రస్తుతం ఈ గ్రామంలోని చాలామంది దుబాయి, బొంబాయి వంటి ఇతర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్తున్నారు. నేను దుబాయి వెళ్లి ఇటీవలే వచ్చా.– జెల్ల నరేశ్, స్థానికుడు

వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం



ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు నా హయాంలో కల్పించినవే. మిగతా సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం.

– మంత్రి అమృత, సర్పంచ్

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ధర్మపురి : ప్రభుత్వ పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. పెద్ద నక్కలపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చదివే విద్యార్థులకు ముంబాయికి చెందిన వేముల రాజు అనే దాత స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు అందించారు. సర్పంచ్ మొగిలి లక్ష్మీ, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెండితెర



హలో:
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీపీ: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఎంసీపీ: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
ఎంసీపీ:నటరాజ్ (జగిత్యాల – 221263) 11.00, 2.00, 6.00, 9.00 .



అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట

- చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్
- బస్‌షెల్టర్ల నిర్మాణానికి భూమి పూజ

గొల్లపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడమేకాకుండా ఇతర అభివృద్ధి పనులు చేపడుతూ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని దట్నూర్, చిల్వాకోడూర్, లొత్తునూర్, వెన్గుమట్ల, రాపల్లి, శ్రీరాములపల్లి, గుంజపడుగు గ్రామాల్లో బస్‌షెల్టర్ నిర్మాణంకోసం భూమి పూజ చేశారు. పార్టీ జెండా ఆవి ష్కరించారు. గుంజపడుగులో బుడిగె జంగా లకు రూ.5 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మాణంకోసం భూమి పూజ చేశారు. గొల్లపల్లి మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్డు ప్రారంభించారు. గొల్లపల్లిలో వైకుంఠధామం నిర్మాణంకోసం భూమి పూజ చేశారు. 21 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం తలపెట్టి భూ ప్రక్షాళన జగిత్యాల జిల్లాలో వందశాతం పూర్తి చేసుకుని రాష్ట్రంలో ప్రథమంగా నిలిచిందన్నారు. 24 గంటల నిరంతర కరెంట్‌పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పంటలు ఎండిపోయే అవకాశమే లేదన్నారు.




చిల్వాకోడూర్‌లో పార్టీలో చేరుతున్న నాయకులు

పార్టీలో చేరికలు..

చిల్వాకోడూర్ సర్పంచ్ దాసరి మల్లవ్వ అనుచరగణం 50 మంది, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మైబూబ్ తన అనుచర గణం 50 మందితో కాంగ్రెస్ నుంచి టీఆర్ ఎస్‌లో చేరారు. గుంజపడుగు సర్పంచ్ కస్తూరి రాజు తన 50 మంది అనుచరగణంతో పార్టీలో చేరారు. చీఫ్‌విప్ ఈశ్వర్ వీరిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ, జెడ్పీటీసీ గోస్కుల శైలజ, ఆర్డీవో నరేందర్, తహసీల్దార్ సుమాచౌదరి, ఎంపీడీవో నర్సయ్య, ఏపీవో అనిల్‌కుమార్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

Zone Guide

7న మోడల్ స్కూల్ టీచర్స్ రాష్ట్రస్థాయి విద్యాసదస్సు



పెగడపల్లి: మోడల్ స్కూల్ టీచర్స్ రాష్ట్రస్థాయి విద్యాసదస్సు ఈనెల7న హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్ బషీర్‌బాగ్‌లో నిర్వహిస్తామని టీఎంఎస్టీఏ రాష్ట్ర కన్వీనర్ ఇర్షద్ అలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖామంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీలు సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిలు హాజరు కానున్న సదస్సులో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'పిల్లలను చదివించే బాధ్యత తల్లిదండ్రులదే'

పెగడపల్లి: పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తరువాత పిల్లలను తల్లిదండ్రులు వారి చదువుపై దృష్టి పెట్టాలని పాఠశాల దత్తత అధికారి జయశీల సూచించారు. పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆమె బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. పదోతరగతి వార్షికపరీక్షలకోసం ఉపాధ్యాయులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను అన్నివిధాలుగా ఇప్పటినుంచే సన్నద్ధం చేయాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారిగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రేణుక, సర్పంచ్ లక్ష్మీ, హెచ్‌ఎం మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప భక్తులు

ధర్మపురి : అయ్యప్ప భక్తులు బుధవారం శబరిమలకు తరలివెళ్లారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వాములు పెండ్యాల బాలకృష్ణ శర్మల మంత్రోచ్ఛారణలో 25 మంది అయ్యప్ప భక్తులకు ఇరుముడులు కట్టి శబరికి పంపించారు. గురుస్వామి సీపతి సత్యనారాయణ ఆధ్వర్యంలో 25 మంది కన్నెస్వాములు, కత్తి, గంట, గదా, పెరు, గురుస్వాములు తరలివెళ్లారు.

వర్గీకరణపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి

ధర్మపురి : ఎస్సీల వర్గీకరణపై నాన్చుడు ధోరణి అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వంతో సీఎం మాట్లాడి బిల్లు ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వర్గీకరణ చేపట్టాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ రంగారావుకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణపై బిల్లు ప్రవేశపెడతామని చెప్పి కేంద్రం మాటమార్చిందన్నారు. ఈనెల5 వరకు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడానికి సీఎం కేసీఆర్ అఖిలపక్షం నేతలతో ఢిల్లీకి వెళ్లాలని కోరారు. నాయకులు కట్ల భువనేశ్వర్, పారిపెల్లి రాజమల్లయ్య, చందోలి శ్రీనివాస్, గంగారాం తదితరులున్నారు.

నిరంతర విద్యుత్‌తో జాతీయస్థాయిలో గుర్తింపు

బుగ్గారం: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిందని, రాష్ట్రంలోని రైతాంగానికి కరెంటు కష్టాలు తప్పాయని బుగ్గారం టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగినపెల్లి సుచేందర్ అన్నారు. మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ శరత్, నాయకులు రామకృష్ణ, పొన్నం సత్తన్న, పొన్నం శంకర్, మసర్తి అశోక్, లింగన్న, గంగయ్య, రామాగౌడ్, విజయలక్ష్మీ, జితేందర్, విఠల్ పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- 24 విద్యుత్‌పై వాగ్వాదం
- తాగునీటి సరఫరా తీరుపై ఏఈపై ఆగ్రహం

ధర్మపురి : ధర్మపురి మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. టీఆర్‌ఎస్ ఎంపీటీలు, కాంగ్రెస్ ఎంపీటీసీలు 24 విద్యుత్‌పై వాగ్వాదానికి దిగారు. ఎంపీపీ చొరవతో నాయకులు శాంతించారు. ధర్మపురి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మమత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ బాదినేని రాజమణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. మొత్తం 18 అంశాలను అధికారులు వివరించారు.

చర్చించిన అంశాలు :

నిరంతర కరెంట్ ఇవ్వడంపై అధికారులు మాట్లాడుతుండగా కాంగ్రెస్ ఎంపీటీసీలు దినేశ్, ఇంద్రాల మల్లేశం వ్యతిరేకించారు. పంటలకు నీరందించని ప్రభుత్వం నిరంతర కరెంట్ ఎలా ఇస్తారన్నారు. వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేశ్ కల్పించుకొని కాంగ్రెస్ పాలనలో చేపట్టని పథకాలన్నీ టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతోందని చెబుతుండగా అరగంటపాటు విద్యుత్‌పై మాటల యుద్ధం కొనసాగింది. మిషన్ భగీరథ పనుల తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ధర్మపురికి తాగునీరందడం లేదని వైస్ ఎంపీపీ మరోసభ్యుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గేట్‌వాల్ విషయంలో కాంట్రాక్టరు తీరు బాగా లేదని అధికారి జవాబివ్వగా కాంట్రాక్టర్ ప్రకాశ్ రావు తీరుపై ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయనను



టీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎంపీటీసీ మధ్య వాగ్వాదం

తొలగించడానికి తీర్మానించారు. గ్రామాల్లో చేపట్టే నూతన పంచాయతీ భవనాలు సీసీ రోడ్లు, నూతన కట్టడాలపై పీఆర్ ఈఈ ముఖ్రం వివరించారు. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని సభ్యులు అన్నారు. బుగ్గారంలో చీఫ్‌విప్ చొరవతో ముస్లిం షాదీఖానాకు రూ.10 లక్షలు మంజూరైనా రెవెన్యూ అధికారులు ఇంతవరకు స్థలం చూపలేదని, ధర్మపురిలో ఉన్న ఉర్దూపాఠశాల కొనసాగడం లేదని అధికారులు పట్టించుకోవడం లేదని కోఆప్షన్ సభ్యుడు ఆసిఫ్ సభా దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు పట్టించుకోవడం లేదని సూపర్‌వైజర్ రాధిక నివేదిక చదువుతుండగా సర్పంచ్ పందిరి తిరుపతి, ఎంపీటీసీలు ఆరోపించారు. అనంతరం రెవెన్యూ, వ్యవసాయం, ఎస్సారెస్పీ, ఎక్సైజ్ విభాగాల పనితీరును వివరించారు. మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను తప్పక పరిష్కారం చూపాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాణి తదితరులు హాజరయ్యారు.

ఇంటర్వ్యూ



శ్రీనివాస్
అంశం : రేషన్ షాపుల నిర్వహణ
డీటీ, బుగ్గారం

బుగ్గారం:

ప్రశ్న: మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలున్నాయి?

జవాబు: మండలంలోని 11 గ్రామాలలో మొత్తం 14 రేషన్ దుకాణాలు ఉన్నాయి.

ప్రశ్న: మండలంలో మొత్తం ఎన్ని ఆహార భద్రత కార్డులున్నాయి?

జవాబు: మండలంలో మొత్తం 6295 ఆహార భద్రతా కార్డులు,362 అంత్యోదయ కార్డులు ఉన్నాయి.

ప్రశ్న: రేషన్‌కార్డులకోసం నూతనంగా ఏమైనా దరఖాస్తులు వచ్చాయా?

జవాబు: ఎలాంటి దరఖాస్తులు రాలేదు?

ప్రశ్న: రేషన్ షాపుల ద్వారా ప్రస్తుతం ఏ ఏ సరుకులు పంపిణీ చేస్తున్నారు?

జవాబు: బియ్యం, చక్కెర, కిరోసిన్ సరఫరా అవుతున్నాయి.

ప్రశ్న: ఈ పాస్ విధానంతో ఉపయోగం?

జవాబు: గత విధానంలో వినియోగదారుడు లేకున్నా సరుకులు ఇతరులు తీసుకునే అవకాశం ఉండేది. దీంతో సరుకులు పక్కదారి పట్టే అవకాశం ఉండేది. నూతన విధానంతో సరుకుల లెక్కలు ఖచ్చితంగా నిర్వహించడానికి వీలుకలిగింది.

సావిత్రి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

గొల్లపల్లి: సావిత్రిపూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వొద్నాల రాజశేఖర్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట ప్రాథమిక పాఠశాలలో సావిత్రిపూలే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి రమేశ్, సహోపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెగడపల్లి/ధర్మపురి : మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోవేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అధికారిణి సునిత, విద్యార్థినులు, టీచర్లు పాల్గొన్నారు. ధర్మపురితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.



కోరుట్లటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నీళ్లకు ఇబ్బందవుతోంది. ఇక్కడ నిర్మించిన మినీ ట్యాంకర్లకు నీరు రావడం లేదు. దీంతో ప్రైవేటు ట్యాంకర్ల వద్ద కొనుక్కుంటున్నాం. ప్రజాప్రతినిధులు నీళ్ల సమస్య పరిష్కరించాలి. **- రాకేశ్, కోరుట్ల**

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

న్యూస్ బాక్స్

త్రిశక్తి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

మెట్‌పల్లి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న త్రిశక్తి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గంగుల భూమయ్య కుమారుడు వివేక్ రూ.1,01,116లను విరాళంగా బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ధ్యావనపల్లి రాజారాం, కేసుల సురేందర్, బేతు భాస్కర్, అన్నం నాగరాజు, ఉడుత శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించొద్దు

మెట్‌పల్లి: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని కమిషనర్ అయాజ్ సూచించారు. పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిత్యం ప్లాస్టిక్ కవర్ల వాడకం వల్ల పలు రకాల వ్యాధులకు గురయ్యే అవకాశముందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు కవర్ల వాడకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామారావు, మున్సిపల్ సిబ్బంది నగేశ్, ముజీబ్ పాల్గొన్నారు.

పందుల తరలింపునకు ఆర్థికసాయం చేస్తాం

మెట్‌పల్లి: పట్టణానికి దూరంగా పందులను తరలిస్తే వాటి పెంపకానికి అవసరమయ్యే ఏర్పాట్లకు ఆర్థికసాయం చేస్తామని కమిషనర్ అయాజ్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పెంపకందారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పది మంది చొప్పున పెంపకందారులు ఒక సొసైటీగా ఏర్పడాలని వారికి సూచించారు. పట్టణానికి రెండు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో పందులను తరలిస్తే షెడ్లు, ఇతర వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

7న హైదరాబాద్‌లో నిరుద్యోగుల సభ

కోరుట్లటౌన్: ఈనెల 7న హైదరాబాద్‌లో నిరుద్యోగుల బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జేటి విజయ్‌కుమార్ బుధవారం పంపిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

కథలాపూర్: మండలంలో వ్యవసాయ అధికారి పోస్టు భర్తీ అనేది ఓ 'కథ'లా మారింది. నేటికి ఇన్‌చార్జి ఏవోలతో పాలన నెట్టుకొస్తుండటం ఇక్కడి ప్రత్యేకతనా, పాలకుల వైఫల్యమా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పంటల సాగుపై సరైన సలహాలు, సూచనలు అందడంలేదని రైతులు వాపోతున్నారు. కథలాపూర్ ఏవోగా బాధ్యతలు తీసుకున్న చాలామంది అధికారులు కొన్ని రోజులే విధులు నిర్వర్తించి దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లినవారే అధికం. 2007 నుంచి ఇప్పటి వరకు సుమారు 11మంది అధికారులు ఇన్‌చార్జి ఏవోగా విధులు నిర్వర్తించారు మరీ.

- రైతులకు పంటలపై సరైన సలహాలు కరువు
- 10 ఏళ్లుగా ఇదే పరిస్థితి
- ఇదీ వ్యవసాయశాఖ తీరు

ఇన్‌చార్జ్‌ల పాలన ఇంకెన్నాళ్లు.?



మండల పరిషత్‌లో వ్యవసాయశాఖకు కేటాయించిన గది

2007 నుంచి ఇన్‌చార్జి అధికారులే..

2007 వరకు కథలాపూర్ ఏవోగా రాజేశ్వర్ పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించారు. రాజేశ్వర్ ఏవో నుంచి ఏడీఏగా ప్రమోషన్‌పై వెళ్లడంతో ఇన్‌చార్జి పాలన ప్రారంభమైంది. 2007లో ఏవోగా ఖమ్మం నుంచి కల్పన వచ్చారు. కొన్నిరోజులు విధులు నిర్వర్తించి వెళ్లిపోయారు. 2008లో రమ్యశ్రీ ఏవోగా విధుల్లో చేరి కొన్ని నెలలకే దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లడంతో మరో అధికారి రాకుండా అడ్డుపడినట్లయింది. ఎట్టకేలకు 2013 లో కథలాపూర్ ఏవో పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రకటించినా ఏ అధికారి బదిలీపై రాలేదు. 2016 మే నెలలో మంథని ఏవోగా పనిచేస్తున్న యోగితా డెప్యుటేషన్‌పై వచ్చారు. కొన్ని నెలలకే సబ్సిడీ ట్రాక్టర్ల వ్యవహారంపై అధికారుల మధ్య విభేదాల వల్ల వివాదానికి దారితీసింది. అర్హులైన రైతులకు ట్రాక్టర్లు మంజూరు చేయాలని ప్రతిపక్షాలు ఆందోళన చేయడం, రాజకీయ పరిణామాలు చోటుచేసుకోవడంతో ఆమె డెప్యుటేషన్ రద్దు చేశారు. మూడు నెలల క్రితం కోరుట్ల ఏవో లావణ్యకు అదనపు బాధ్యతలు అప్పగించినప్పటికి అనారోగ్య కారణాలతో బాధ్యతలు తీసుకోలేమని చెప్పారు. దీంతో మెట్‌పల్లి ఏడీఏ అమీనాబి ఏవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు.

పట్టించుకోవడం లేదు



రైతుల ఇబ్బందులు పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రతి పనికి ఇబ్బంది పడుతున్నాం. సీజన్ ఆరంభంలో ఏ పంటలు వేయాలో తెలియక తికమకపడుతున్నారు. పంటలకు రోగాలు వచ్చినా పట్టించుకోరు.

- పూండ్ర ప్రతాప్‌రెడ్డి, భూషణరావుపేట

సలహాలు, సూచనలు లేవు..

రైతులకు సకాలంలో పంటలపై సరైన సలహాలు, సూచనలు అందడంలేదని మండల రైతులు పేర్కొంటున్నారు. ఖరీఫ్‌లో వరి పంటలకు దోమపోటు సోకితే సకాలంలో స్పందించలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామస్థాయిలో ఏఈవోలు ఉండటంతో వారు అక్కడి కార్యాలయాలకు పరిమితమయ్యారు. అధికారి లేకపోవడంతో కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో రైతులు బోర్డును చూసి వెనుదిరిగిపోతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి..



పూర్తిస్థాయి ఏవోను నియమించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నా. పంటల సాగుపై సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారు.

- అమీనాబి, ఏడీఏ, మెట్‌పల్లి

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలి

కోరుట్లరూరల్: మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్టు సరికాదని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్‌పల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. వెంటనే విడుదల చేయాలని, లేకుంటే ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుందని డిమాండ్ చేశారు. అనంతరం డెప్యూటీ తహసీల్దార్ కళావతికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శనిగారపు వినోద్, నక్క భీమన్న, మంద మహేష్ అరవింద్, శంకర్, రాజేష్, ప్రశాంత్, లక్ష్మణ్, బాబు, శేఖర్, శైలేష్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

లోకల్ వాయిస్

మినీ స్టేడియం నిర్మించాలి

మల్లాపూర్: మల్లాపూర్‌లో మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించలేక గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి ఆటలు ఆడిస్తున్నారు. ఐదెకరాల స్థలం కేటాయించి నిర్మించాలి.



- ఎగ్యారపు వెంకటేశ్వర్లు, మల్లాపూర్



వెండితెర



తెలుగు

హలో: సాయికృష్ణ(మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
2 కంట్రీస్ : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

పూల అర్చన

ఇబ్రహీంపట్నం: మండలంలోని యామాపూర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామికి లక్ష పూల అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు నర్సింహచారి, విష్ణువర్దన్ భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, విడిసి సభ్యులు దేవారెడ్డి, మురళీ, శేఖర్, సురేశ్, నాగరాజు, చెదలు శేఖర్ పాల్గొన్నారు.



పూల అర్చనలో పాల్గొన్న భక్తులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

కోరుట్లటౌన్: స్థానిక సి. ప్రభాకర్ గ్రంథాలయం ఆధ్వర్యంలో మహిళా సంఘ సంస్కర్త బాలిక విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే 186వ జయంతి సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, సి.ప్రభాకర్ గ్రంథాలయ అధ్యక్షులు చెన్న విశ్వనాథం దేశంలో మొదటి టీచర్ సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా ఉపాధ్యాయునీలకు ఉత్తమ టీచర్ అవార్డులివ్వాలని, రాజ్యాధికారం సాధించే దిశగా బీసీలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ ప్రతినిధులు రాస భూమయ్య, సామల్ల మల్లేశం, సుతారి రాములు, యెన్నం రాధ, గంగమణి, రాచకొండ పెద్ద దేవయ్య, నారాయణ, ఎక్కల్‌దేవి గంగాధర్, పాతర్ల విజయ్, జిందం లక్ష్మీనారాయణ, నరేశ్, వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ ఎల్ల రమేశ్ పాల్గొన్నారు.



కోరుట్లటౌన్: మాట్లాడుతున్న పద్మశాలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్

కోరుట్లరూరల్: మండలంలోని కల్లూరు కస్తూర్బాగాంధీ పాఠశాల, జోగన్‌పల్లి ప్రాథమిక పాఠశాల, పైడిమడుగు అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బూరం సాగర్, ప్రత్యేక అధికారి సుమలత, సంస్థ జిల్లా అధ్యక్షుడు దుగ్గి మారుతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్ట సురేందర్, సంస్థ అధికార ప్రతినిధి దామెర ప్రవీణ్, ఎస్‌ఎంసి చైర్మన్ విద్య, హజీరాన్నిసా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శేఖర్, నాయకులు జాగర్ల నరేష్, రోహిత్, భూపెల్లి మహేష్, సందీప్, రవి పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని నిత్యసాయి ట్రస్ట్‌లో, కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రైసుద్దీన్, అందె గంగాధర్, బొర్రాల గంగారాం, ఆకుల ప్రవీణ్, బత్తుల దీక్షిత్, నదీంలు ఉన్నారు. టీఆర్‌ఎస్ కార్యాలయంలో టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంగడి పురుషోత్తం పాల్గొన్నారు. నియోజకవర్గ కన్వీనర్ జావీద్, పట్టణ కన్వీనర్ బిట్లుగు కార్తీక్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్ పొనకంటి వెంకట్, ఇంచార్జ్ ఎంఈవో నర్సింహమూర్తి, అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు పాశం శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు సాగర్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కోఆప్షన్‌సభ్యుడు ఎం.డీ అజీమ్, సర్పంచ్ చిన్న నాగమల్లేశ్, నాయకులు, యువకులు మేడిపెల్లి గంగాధర్, గాంధారి శ్రీనివాస్, పాలెపు రాజేశ్, వంశీ, ఉరుమడ్ల కృష్ణమచారీ, అరుణ్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎలముల గంగారాం, బుస రాజేష్, గొడిసెల రాములు, జిన్న కాశిరాం, అనిల్, రవి, వినోద్ పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసినవారిని శిక్షించాలి

మల్లాపూర్: మహారాష్ట్రలోని ''భీమా కోరేగావ్(పూణే)''లో నిర్వహిస్తున్న ద్విశతాబ్ధి క్రాంతి స్మృతి దినం ముగింపు బహిరంగ సభకు తరలివెళ్లిన దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దామ రాజేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని ముత్యంపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ దాడుల్లో మృతి చెందినవారికి రూ.25లక్షలు, గాయపడ్డవారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు రాముల, చిన్నన ర్సయ్య, మహేశ్, రాజం, రఘు, చిన్నగంగరాం పాల్గొన్నారు.

సీఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పెంట లింబాద్రి మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల లాభం చేకురుతుందని అన్నారు. సీఎం కేసీఆర్‌కు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లను పంపిణీ చేశారు. పెంట లింబాద్రితో రెతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పోతరాజు శివరాజం, రైతులు అంకత్ రెడ్డి, రామానుజం, వెంకటాద్రి, రాజారెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించాలి

మెట్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. పట్టణంలో మంగళవారం రాత్రి పీఆర్టీయూకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.యూనియన్ మండలాధ్యక్షుడు నరేంద్రతో పాటు గణేష్, రమాకాంత్, సుదర్శనం పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామశివారులోని మామిడితోటలో మంగళవారం పేకాట ఆడుతున్న పదిమంది పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద రూ. 25,920 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

నీటి కుంటలు నిర్మించుకుంటే మేలు

కోరుట్లరూరల్: రైతులు తమ పొలాల్లో నీటి కుంటలు నిర్మించుకుంటే మేలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుందర వరదరాజన్ పేర్కొన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీటి కుంటల గురించి రైతులకు వివరించారు. పొలం నుంచి పారే వర్షపు నీటిని నిలువ చేసుకోడానికి పల్లపు ప్రాంతంలో నీటి కుంటలను నిర్మించుకోవాలని, పంట కీలక దశలో ఉన్నప్పుడు, వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు 1, 2 తడులనిచ్చి పంటను కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజం, ఏవో లావణ్య, రైతులు పాల్గొన్నారు.


మొక్కల సంరక్షణపై దృష్టిసారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి రాజన్న

కథలాపూర్: హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణపై గ్రామస్థాయిలో సిబ్బందితోపాటు మండలస్థాయి అధికారులు దృష్టిసారించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజన్న పేర్కొన్నారు. మండలంలోని అంబారిపేటలో మొక్కలకు నీళ్లు పోసే కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బుధవారం గ్రామాల్లోని కూలీలతో మొక్కలకు నీళ్లు పోయించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను అన్నింటిని కాపాడాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఏరియా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎంపీడీవో గీత, ఏపీవో రాజేందర్, ఏపీఎం నరహరి, ఎంసీవో మురళి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



గంగుల సంతోష్‌కుమార్
అంశం : పశువుల పాకలు
ఎంపీడీవో, కోరుట్ల

ప్రశ్న: పశువుల పాకలు, గొర్ల షెడ్ల నిర్మాణాలకు ఎలాంటి స్పందన ఉంది?
జవాబు: ఎశువుల పాకలు, గొర్ల షెడ్ల నిర్మాణాల కోసం గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. రైతులు, గొల్ల కుర్మలు ఆసక్తి చూపుతున్నారు.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?
జవాబు: మండలంలోని 15 గ్రామాల నుంచి మొత్తం 54 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు ఇచ్చిన 24 గంటల్లో షెడ్ నిర్మాణాలను మంజూరు చేస్తున్నాం.

ప్రశ్న: ఎన్ని నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు?
జవాబు: ప్రతీ గ్రామంలో 5పశువుల పాకలు, 5 గొర్ల షెడ్ల చొప్పున 75నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించాం.

ప్రశ్న: షెడ్ నిర్మాణాలకు ఎంత ఖర్చు అవుతుంది?
జవాబు: పశువులపాకకు, గొర్ల షెడ్‌ల నిర్మాణానికి రూ. 50వేలు ఖర్చు అవుతుంది. నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రూ. 50వేలు ఖాతాలో జమ అవుతుంది.

ప్రశ్న: నిర్మాణాలకు ఎవరికి ప్రాధాన్యత ఉంటుంది?
జవాబు: సబ్సిడీ గొర్రెలు తీసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. పాడిసంపద ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. **- కోరుట్ల**

పన్ను మినహాయింపునకు

ఉత్తమమార్గాలు

“ జ్యోతినగర్(రామగుండం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017–18) ముగింపునకు వచ్చేస్తోంది. ఆదాయపన్ను పరిధిలోకి వచ్చే వారంతా ఇప్పటికే చాలావరకూ పన్ను మినహాయింపులకు పెట్టుబడి పెట్టి ఉండాలి. వేతనజీవులు పన్ను ప్రణాళికను ఇప్పటినుంచే వేసుకోవాలి. దీంతో అసలు పన్ను లేకుండా/తక్కువ పన్నుతో రిటర్నులను ఫైల్ చేయవచ్చు. ఇలా వేతన ఉద్యోగులకు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న పలు మార్గాలున్నాయి. అవి...

పిల్లల చదువుల ఫీజులు..

చదువులు ఖరీదైపోయాయి. పిల్లల ఫీజులు లక్షల్లో చెల్లిస్తున్నారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ మినహాయింపు నిస్తుంది. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపునకు క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఇంటి అద్దె పన్ను మినహాయింపు

కంపెనీ వసతి కల్పించకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఉంటూ ఉద్యోగాలు చేస్తున్నవారికి పన్ను మినహాయింపు పొందవచ్చు.

- మీ మొత్తం ఆదాయంలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు పొందవచ్చు.
- యాజమాన్యం ఇస్తున్న హెచ్ఆర్ఏ
- బేసిక్ శాలరీలో 40 శాతం+డీఏ
- చెల్లించిన ఇంటి అద్దె, 10 శాతం బేసిక్ శాలరీ+డీఏ

గృహ రుణం చెల్లింపు ద్వారా..

సొంత ఇంటి కోసం బ్యాంకులో అప్పు తీసుకుంటే చెల్లించే ఈఎంఐల ద్వారా పన్ను తగ్గించుకోవచ్చు. చెల్లించే అసలు, వడ్డీకి సంబంధించి వాయిదాల్లో కొంత వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. వడ్డీకి సెక్షన్ 24 కింద, చెల్లించే అసలుకు 80సీ కింద మినహాయింపు పొందొచ్చు. కొత్తగా ఇంటిని కొంటున్నట్లయితే/మొదటిసారి కొన్న గృహ రుణం చెల్లిస్తున్నట్లయితే ఎక్కువ మొత్తంలో పన్ను ఆదా చేసుకోవచ్చు.

విద్యారుణ ఈఎంఐలు..

ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారు. ట్యూషన్ ఫీజులకు పన్ను మినహాయింపున్నట్లే విద్యారుణానికి చెల్లించే ఈఎంఐలకు సైతం పన్ను మినహాయింపు ఉంటుంది.

విహారయాత్రల ఖర్చులు..

మీకు వచ్చే వేతనం పన్ను మినహాయించే వాటిలో ఎల్టీసీ కూడా ఉంటుంది. ఎల్టీసీ బ్లాక్ ఇయర్ 2014– 17 మధ్య ఉంది. నాలుగేళ్లలో రెండు సార్లు ఎల్టీసీఏ లేదా ఎల్టీసీ మినహాయింపు పొందవచ్చు. యాజమాన్యం ఇచ్చిన ఎల్టీసీఏ ఖర్చుల మేరకు పన్ను మినహాయింపులకు క్లయిం చేయొచ్చు.

వైద్య ఖర్చులు..

వైద్య ఖర్చులు నిత్య జీవితంలో వెచ్చించే ఖర్చుల్లో భాగమైంది. దీని నుంచి స్వాంతన పొందేందుకు ఆరోగ్య బీమా, ముందస్తు వైద్య పరీక్షలకు సంబంధించి అయ్యే ఖర్చులను పన్ను మినహాయింపు కింద చూపించొచ్చు. ఈ విధంగా రూ.60 వేల వరకు మినహాయింపు పొందొచ్చు.

జీవిత బీమా..

పెట్టుబడి కోణంలో కాకుండా రిస్క్ కవరేజ్ కల్పించేందుకు ఉపయోగపడే జీవిత బీమా సైతం ఆదాయ పన్ను మినహాయింపు కోసం అర్హత కలిగి ఉంది. సెక్షన్ 80సీ కింద కట్టే ప్రీమియంకు సంబంధించి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు కోరవచ్చు.

ఈపీఎఫ్..

పలు కంపెనీలు ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. పీఎఫ్ రూపంలో వేతనంలో మినహాయించే ధనాన్ని 80సీ కింద మినహాయింపు చూపించొచ్చు.

పీపీఎఫ్..

ఈపీఎఫ్ కాకుండా తక్కువ రిస్క్ తీసుకుంటూ దీర్ఘకాల పొదుపు చేయాలనుకునే వారికి పీపీఎఫ్ మరో మార్గ. పదిహేనేళ్ల పాటు మీ పెట్టుబడులను కొనసాగించవచ్చు. ఇది ఒక సంప్రదాయ పెట్టుబడి మార్గం. దాదాపు 8 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు.

సుకన్య సమృద్ధి యోజన

కూతురి పేరిట డబ్బు పొదుపు చేసేందుకు ఉపయోగపడేది సుకన్య సమృద్ధి యోజన పథకం. తపాలా కార్యాలయం, బ్యాంకుల్లో ఈ పథకం ఖాతా తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టే పెట్టుబడికి పన్ను మినహాయింపు ఉంది.

ప్రయోజనం..

సాక్షి
గురువారం | జనవరి | 4 | 2018
8&9



కల్లాపి: సిరిసిల్లలో వాకిట్లో కల్లాపి చల్లుతున్న వృద్ధురాలు

ప్యాకెట్ ఓకే: పెద్దపల్లిలో పాలప్యాకెట్ల వద్ద సందడి..

పేపర్.. పేపర్: పెద్దపల్లిలో పేపర్ వేసేందుకు వెళ్తున్న బాలుడు

వన్, టూ : పెద్దపల్లిలో వ్యాయామం చేస్తున్న వాకర్స్

క్లీనింగ్: పెద్దపల్లిలో మున్సిపల్ కార్మికుల ముచ్చట్లు

పొలంబాట: పెద్దపల్లిలో కాడెడ్లతో పొలానికి వెళ్తున్న రైతు

చలిమంట: సిరిసిల్లలో చలిమంట కాగుతున్న ప్రజలు

పిన్నీసులో..: సిరిసిల్లలో ప్లాస్టిక్ సామగ్రి విక్రయించేందుకు వస్తున్న మహిళ

కూరగాయలో.....: పెద్దపల్లిలో కూరగాయలతో వృద్ధుడు

గరంగరం: పెద్దపల్లి చాయ్‌వాలా దుకాణం వద్ద ఛాయ్‌కోసం...

ఏమిటంటే..?: పెద్దపల్లిలో సాక్షి పేపర్ చదువుతూ...

తెల్లారిందోయ్..



మార్కెట్ సందడి: పెద్దపల్లి హోల్‌సేల్ మార్కెట్లో చిరు వ్యాపారుల రద్దీ



హెల్దీవాక్: మార్నింగ్ వాక్‌లో సిరిసిల్ల వనితలు..

నిన్న అనేది గడిచిపోయింది..
నేటికి సమయం ఆసన్నమైంది..
ఎముకలు కొరికే చలి భయపెడుతున్నా..
మంచు దుప్పట్లో పల్లె వెచ్చగా నిద్రిస్తోంది..
చీకటిని చీల్చుకుంటూ భానుడు రాకముందే..
చలిమంటలను చేతుల్లో బంధించి..
వణుకును ఒక్క ఛాయ్‌తో తరిమేసి..
జనం పనిబాట పడుతున్నారు..
కర్షకులు పట్టణం వైపు వస్తున్నారు..
ఈ రోజుకు శుభోదయం పలుకుతున్నారు..

‘ ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 7 గంటలు అయితే కానీ పక్కలోనుంచి లేవాలనిపించని పరిస్థితి. ఇలాంటి చలిలో కొందరు నిశిరాత్రి యోధులు వేకువజామున్నే నిద్రలేచి వారివారి విధుల్లో బిజీబిజీగా మారారు. పట్టణాల్లో పాలు, పేపర్ వేసేవాళ్లు, హోటళ్ల యజమానులు, పారిశుధ్య కార్మికులు ఎముకలు కొరికే చలిలోనూ వారివారి పనుల్లో నిమగ్నమవుతున్నారు. మంచు దుప్పటిని చీల్చుకుంటూ పల్లె కర్షకులు పట్టణబాట పడుతున్నారు. పాలు, కూరగాయలు తీసుకొచ్చి వేకువజామున్నే పట్టణాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. చలికి తట్టుకోలేక వీధుల్లో చలిమంటలు కాగుతున్నారు. ఇంటి ఆడపడుచులు ముంగిళ్లను సింగారిస్తుంటే.. రైతులు కాడెడ్లతో పొలంబాట పడుతున్నారు. చలి తీవ్రత దృష్ట్యా పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల ప్రాంతాల్లో వేకువజామున ‘జనసందడి’ని ‘సాక్షి’ తన కెమెరాల్లో బంధించింది.

ఫొటోల సేకరణ :
మర్రి సతీశ్‌కుమార్, పెద్దపల్లి ఫొటోగ్రాఫర్
వంకాయల శ్రీకాంత్, సిరిసిల్ల ఫొటోగ్రాఫర్



శరణం అయ్యప్ప: పెద్దపల్లి అయ్యప్ప ఆలయంలో భక్తులు